RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 121 పేజీలు: 08 బుధవారం15అక్టోబర్2025




## జూబ్లీహిల్స్20000
# ఫేక్ ఓట్లు

ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ లిస్టులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేసి ఫేక్ ఓటర్లను నమోదు చేసిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సంచలన ఆరోపణలు చేశారు.జూబ్లీహిల్స్లో సుమారు 20,000 డూప్లికేట్ మరియు ఫేక్ ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇందులో 15,000 ఓట్లు చిరునామాలు లేకుండా నమోదు అయ్యాయి. సుమారు 400 పోలింగ్ బూత్లలో ప్రతి బూత్కు 50 ఫేక్ ఓట్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి, లోయర్ లెవల్ అధికారులతో కలిసి ఫేక్ ఓట్లు యాడ్ చేసిందని ఆరోపించారు



## జూబ్లీహిల్స్ అభ్యర్థి
# మాగంటి సునీతకు బీఫామ్

ప్రజా గొంతుక డెస్క్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ పోటీ చేస్తున్నారు. సునీతకు పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ బీ ఫారం అందజేశారు.ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరపున 40 లక్షల రూపాయలు చెక్కును అందించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేయనున్న కవిత

ప్రజా గొంతుక డెస్క్ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా యాత్ర చేయాలని కవిత నిర్ణయించారు. అక్టోబర్ చివరి వారంలో యాత్ర ప్రారంభం కానుందని తెలుస్తోంది.రాష్ట్రంలో అన్ని జిల్లాల మీదుగా కవిత యాత్ర సాగనుందని సమాచారం. ఈ యాత్రను కవిత తాను అధ్యక్షత వహిస్తున్న సాంస్కృతిక సంస్థ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత యాత్ర సాగనుందని తెలుస్తోంది.



# రెండోసారి డీసీసీ పదవి నో



ప్రజా గొంతుక డెస్క్ ప్రస్తుతం డీసీసీలుగా పని చేస్తున్న వారికి ఎట్టి పరిస్థితుల్లో రెండోసారి అవకాశం లేదని ఏఐసీసీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.డీసీసీ అధ్యక్షులుగా దరఖాస్తులు చేసుకునే వారు కనీసం 5 ఏళ్ల పాటు నిరంతరంగా పార్టీలో క్రమశిక్షణతో పని చేసి ఉండాలని అలా లేని వారిని ఏఐసీసీ పరిశీలకులే తొలగిస్తారని వెల్లడించారు.పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధుల దగ్గర బంధువులకు కూడా అవకాశాలు లేవని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళ నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. డీసీసీల ఎంపిక కోసం అధిష్టానం పంపించిన ఏఐసీసీ పరిశీలకులతో ఏ నాయకులు వ్యక్తిగత సంభాషణలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని సమావేశాలు అక్కడి నాయకుల ఇళ్లల్లో, వారి స్వంత కార్యాలయాల్లో పెట్టారాదని కేవలం పార్టీ కార్యాలయం లేదా అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతంలోనే సమావేశాలు నిర్వహించాలన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం15అక్టోబర్2025

## ఇరుగు లేనినా కు జన్మదిన శుభాకాంక్షలు



ప్రజా గొంతుక న్యూస్ // బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ మధిర మండల పరిధిలో గల వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు - కవిత దంపతుల గారాలపట్టి లెనినా జన్మదిన వేడుకలను వారి గృహమునందు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ఆర్సి ఇంచార్జ్ మంద అశోక్ దర్శి రమేష్ - రాజేశ్వరి దంపతులు, చెరుకూరి సురేష్ సోలోమి దంపతులు, సిద్దిపోగు మరియమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలంలో పేదవారికి హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని... నడికుడ శివ:

మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలో పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం విప్రో సంస్థ సహకారంతో హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు



మహేశ్వరం నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విప్రో కంపెనీ ప్రోగ్రాం మేనేజర్ అర్చన ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో పేద ప్రజలకు వైద్య సదుపాయాలు అందించేందుకు విప్రో వంటి సంస్థలు ముందుకు రావడం సమాజానికి ఆదర్శమని అన్నారు.దీనికి ప్రోగ్రాం మేనేజర్ అర్చన సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే మండలంలోని ఎంపికైన గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లు నిర్వహించే ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.

### డబుల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

## అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 13అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు సోమవారం అమీన్పూర్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు ప్రధానంగా మంచినీరు నిరంతర విద్యుత్ పాఠశాల అంగన్వాడి తదితర సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు త్వరలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు కాలనీలో ఎటువంటి సమస్యలు ఉత్పనమైన తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి మల్లేష్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కాలనీవాసులు పాల్గొన్నారు

## గ్యార్వీ షరీఫ్ వేడుకలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 13 పటాన్‌చెరు కటికే బస్తీలో ఘనంగా నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో మాదిరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని సామాజిక సమగ్రత మత సామరస్యం పట్ల తన అభినివేశాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమం అనంతరం స్థానిక యువకులు మాదిరి ప్రిథ్వీరాజ్ షాలువతో సన్మానిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ వేడుకలో హిందూ ముస్లిం సోదరభావానికి ప్రతీకగా అందరూ ఒకే వేదికపై కలసి ప్రార్థనలు చేయడం జరిగింది మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ గ్యార్వీ షరీఫ్ వంటి పండుగలు మన సమాజంలో ఐక్యత ప్రేమ శాంతి సౌభ్రాతృత్వానికి నిదర్శనం ఇలాంటి వేడుకలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయి అని అన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## ఓ అధికారినేనురహదారిని నన్ను కాపాడండి.

నాకోసం ప్రజలు టాక్స్‌లు కడుతున్నారు.గుంతలతో ప్రమాదకరంగా మారిన కోళ్లపడకల్%-%శంషాబాద్ ప్రధాన రహదారి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని కోళ్లపడకల్ నుండి శంషాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో గాంధీనగర్ తండా వద్ద గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారి గుంతలతో నిండిపోయింది.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా రాత్రి సమయంలో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల పలువురు బైక్ సవారీలకు ప్రమాదాలు సంభవించాయి.ఈ విషయంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాకోసం ప్రజలు టాక్స్‌లు కడుతున్నారు, ఓ అధికారి నేను రహదారిని, నన్ను కాపాడండి సార్!రోజు ప్రయాణించే ప్రయాణికులు అన్ని విధాల అధికారులను వేడుకుంటున్నారు.స్పందించని మహేశ్వరం,అధికారులు మరియు ప్రభుత్వం,తక్షణమే చర్యలు తీసుకుని రహదారి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు



## అన్ని కాలనీల సమస్యలను పరిష్కారిస్తాం: కేఎల్ఆర్

మాజీ కార్పొరేటర్ల పెత్తనంపై కిచ్చెన్న ఆగ్రహం సప్తగిరి కాలనీకి త్వరలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము బాలాపూర్ మండల కేంద్ర ంలో బడంగ్ పేట కార్పొరేషన్ లో మాజీ కార్పొరేటర్లు ఇంకా పెత్తనం చెలాయించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో శ్రీ సప్తగిరి కాలనీ వాసులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, గుడికి దారి గురించి చర్చించారు. సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సహా ఇతర అధికారులను కేఎల్ఆర్ కోరారు.ఏ సమస్యలు ఉన్నా... అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కాలనీవాసులకు కేఎల్ఆర్ సూచించారు. మాజీ కార్పొరేటర్ల పెత్తనం, వసూళు చేస్తే పోలీసులు, అధికారులకు కంప్లైట్ చేయాలని లక్ష్మారెడ్డి చెప్పారు.త్వరలోనే సప్తగిరి కాలనీని సందర్శించి సమస్యలు తెలుసుకుంటానని కిచ్చెన్న హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ సప్తగిరి కాలనీ వాసులు సహా బడంగ్ పేట కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## వేరుశనగ విత్తనాల పంపిణీ

రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం :- ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట మండలం పల్కపల్లి గ్రామ రైతు వేదికలో రైతులకు వేరుశనగ విత్తనాలను టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేందుకు సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను అందిస్తున్నామన్నారు. పల్కపల్లి గ్రామ రైతులకు ఉచిత వేరుశనగ విత్తన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఒక్కొక్కరికి 100 కిలోల చొప్పున విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ విత్తనాలు 100 శాతం సబ్సిడీతో, నేషనల్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద అందజేయబడుతున్నాయని తెలిపారు.రైతులు తక్కువ పెట్టుబడి, అధిక లాభాల పంటలపై అవగాహన పెంచుకునేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. పంటల విస్తరణ, నీటి వినియోగం, సమర్థవంతమైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ విజయ డైరీ అధ్యక్షులు నరసయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 13 పటాన్చెరు విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ప్రోత్సాహం అందిస్తే అద్భుతమైన విజయాలు సాధిస్తారని రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతున్న ఇద్దరు క్రీడాకారులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆర్థిక సహకారం అందించి వారి ప్రతిభను ప్రోత్సహించారు ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఉషూ కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎం అశ్విని అండర్ 17 విభాగంలో బంగారు పతకం సాధించింది త్వరలో కాశ్మీర్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రుత్విక రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీల్లో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందిఈ మేరకు సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అశ్విని కి 30 వేల రూపాయలు రుత్విక రెడ్డికి 40 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి అందజేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో మెరుగైన ప్రదర్శనతో జాతీయ స్థాయిలో పటాన్చెరు పేరును నిలబెట్టాలని కోరారు క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు విద్యార్థులను క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత ఫిజికల్ డైరెక్టర్ అమూల్యను ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు





## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సి.జే. జస్టిస్ గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం....

దళిత సంఘాలు నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:14 నల్గొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ముందు దళిత సంఘాల ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సంఘం నాయకులు ముదిగొండ వెంకటేశ్వర్లు, దొంతాల నాగార్జున, మాట్లాడుతూ అక్టోబర్ 7వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే బి.ఆర్ గవాయి వాదనలు వింటున్న సమయంలో రాకేష్ అనే న్యాయవాది బూటు విసరడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ,ఈ దాడి భారత రాజ్యాంగం , ప్రజాస్వామ్యంపైనే దాడిగా ఉందని , తక్షణమే అతనిపై సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తన న్యాయవాద వృత్తి నుంచి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం సీనియర్ నాయకులు దోరెపల్లి మల్లయ్య , కర్ణాకర్ , రవికుమార్ , శంకర్ , ప్రభాకర్ , సైదులు , సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

ప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్14 మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయానికి భక్తులు పోటెత్తారు మంగళవారం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు బేతాళ స్వామి ఆలయం రామాలయం దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు లడ్డూ ప్రసాదం కౌంటర్ దగ్గర అధిక సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు

# ఘనంగా డా.కోట రాంబాబు దంపతుల పెళ్లి రోజు వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర లోని స్థానిక కేవిఆర్ హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు డా.అరుణ కుమారి దంపతుల వివాహ వేడుకలను ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి దంపతులను శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట జయరాజు కొమ్ము శ్రీను కోట రామారావు జానపాటి భాస్కరరావు కోట డేవిడ్ మేకల రమేష్ సుభాష్ ఇరుగు పుల్లారావు అనూష్ పూర్ణయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోర్ నేటి నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మిర్యాల వెంకటరమణ గుప్తా



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బీజేపీ ఓటు చోర్ మధిర పట్టణంలో కాంగ్రెస్ ఆధ్యర్యంలో సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా అన్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధి కేంద్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినా ఎన్నికల కమిషన్ మాత్రం కేంద్రానికి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ అక్కడ ఓటు చోర్ కు పాల్పడుతుందని పేర్కొన్నారు. బీజేపీ ఓటు చోర్ కార్యక్రమం పైన మధిర పట్టణంలో అన్ని డివిజన్లో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించామని ఇవి రాష్ట్రపతి కి అందేలా చేరవేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 14 డివిజన్ అధ్యక్షుడు బండారు నరసింహారావు కోన నరసింహారావు మరియు 14 డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డుకిరువైపుల వాహనాలు నిలుపరాదు నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు



చింతకాని యస్. ఐ వీరేందర్ ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారికి ఇరువైపుల భారీ వాహనాలను నిలుపడం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అటుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నందున రోడ్ పైన,రహదారికి పక్కన అకారణంగా వాహనాలను నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చలాన్లు విధిస్తామని చింతకాని యస్ ఐ వీరేందర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. పందిళ్ళపల్లి గ్రామ శివారు పెట్రోల్ బంక్ సమీపంలో నిలిపివుంచిన పలు లారీలకు చలాన్లు విధించామని వాహనదారులు ఈ విషయాన్ని గమనించి అకారణంగా వాహనాలను పార్క్ చేయవద్దని ఆయన అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం.







అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా. శివంపేట.(ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 14: మెదక్ జిల్లా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అనారోగ్యంతో మృతి చెందిన మూడు కుటుంబాలను పరామర్శించడం జరిగింది.సిత్య తండాకు చెందిన మునావత్ రాములు,చిక్క తండాకు చెందిన ధనావత్ దన్ సింగ్, చిన్న గొట్టిముక్కుల గ్రామపంచాయతీకి చెందిన మన్నె సత్తయ్య మృతి చెందిన జరిగింది. నవీన్ గుప్తా మృతుల కుటుంబాలకు సొంత 5,000 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తాండవాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# రేపటి నుండి మధిర మండలంలో గల గ్రామాలలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణనిర్వహణ

డాక్టర్ ఉమా కుమారి... ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలంలో అన్ని గ్రామాలలో ది :15–అక్టోబర్–25 నుండి 15 నవంబర్ వరకు అన్ని గ్రామాలలో పశువులకు ఉచిత గాలి కుంటి వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహణ జరుగును ఇట్టి కార్యక్రమంలో పాడి పశు రైతులు తమ పశువులకు వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్తగా తప్పనిసరిగా పశు వైద్య సిబ్బందితో టీకాలు వేయించాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పందిరి బాబు మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఉమా కుమారి తెలిపారు.షెడ్యూల్ వివరాలు15వ తారీకు సిద్దినేనిగూడెం, దెందుకూరు 16న నాగవరపాడు దెందుకూరు 17 మరియు 18 న నిదానపురం, ఖమ్మంపాడు 21 మాటూరు ఖమ్మంపాడు 22 మాటూరుపేట ఖమ్మంపాడు 23 మరియు 24 మడుపల్లి చిలుకూరు 25 న అల్లినగరం బయ్యారం %ం% తొర్లపాడు 27 న నక్కలగరుబు తొండల గోపారం 28న జిలుగుమాడు రాయపట్నం, 29%ం% 30న సిరిపురం రాయపట్నం, 31 న సిరిపురం ఇల్లూరు 1న నవంబర్ రొంపిమళ్ల ఇల్లూరు, 3న మల్లారం దేశినేనిపాలెం 4న మల్లారం మహాదేవపురం 6న జాలిముడి మహాదేవపురం 7న రామచంద్రపురం మధిర 10 న కృష్ణాపురం మధిర 11న వెంకటాపురం మధిర 12 న ఆత్కూరు మధిర 13న వంగవీడు మధిర 14న ఇల్లందులపాడు మధిర 15 మధిర గ్రామాలలో గాలికుంటు వ్యాధి శిబిరాలు నిర్వహించబడును.

# స్పోర్ట్స్ పై ఆసక్తి ఉన్న యువత కి గొప్ప అవకాశం

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 14 అక్టోబర్ 2025.కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న , చెన్నారావుపేట , నర్సంపేట , ఖానాపూర్ మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకులు మరియు ఆయా మండలాల యువజన సంఘాలు 13 , 14 తేదీలలో 9640 88 16 70, 9866241346 , 76 59 0 71 405 నెంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్ (నమోదు) చేసుకోవాలని, ఎంట్రీ ఫీజు లేదు, తదుపరి ఈ రెండు రోజుల క్రీడా పోటీల తేదీలను మరో ప్రకటనలో తెలుపుతామని జయముకి ఇంజనీరింగ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలో ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుంది . కావున వికాసా యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వెల్లంద సురేష్ , గాలి భిక్షపతి తెలిపారు. వారు మాట్లాడుతూ.క్రింద తెలిపిన విధంగా స్పోర్ట్స్ మీట్ నిర్వహించబడును. ఏ – గ్రూప్ ఈవెంట్లు: 1. పురుషులకు కబడ్డీ (7 సభ్యుల టీం)2. మహిళలకు టగ్ ఆఫ్ వార్/తాడు గుంజే ఆట (8 సభ్యుల టీం)బిజి వ్యక్తిగత ఈవెంట్లు3 4. పురుషులు మరియు మహిళలకు అథ్లెటిక్స్ (100 మీటర్ల పరుగు పందెం)5 6. పురుషులు మరియు మహిళలకు బ్యాడ్మింటన్ (షటిల్ సింగిల్స్) ఈవెంట్స్ ఉంటాయి అని ఈ అవకాశాన్ని నాలుగు మండలాల యువత%ం% యువజన సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం వారు గెలుపొందిన వారికి ట్రోఫీ, మెడల్ %ం% అభినందన పత్రం, రన్నర్స్ కి మెడల్ %ం% అభినందన పత్రం మరియు ప్రోగ్రాం లో భాగస్వాములు అయిన వారందరికీ పార్టిసిపెంట్ పత్రాలు అందజేస్తామని, అని అలాగే నియమ నిబంధనలు వర్తిస్తాయి అని తెలుపడం జరిగింది.



# ఘనంగా ముగిసిన భాగవత సప్తాహ కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్లకల్) ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొలువైన మల్లకల్ గ్రామంలో శ్రీశైల దాసుల క్షేత్రంలో వారం రోజులపాటు భాగవత పురాణ సప్తాహ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ముగింపు నిర్వహించారు. గద్వాల మండలం పరుమాల గ్రామానికి చెందిన సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రాయచూరు పట్టణానికి చెందిన ప్రముఖ పండితులు ప్రవచనకర్త బజ్జి జయ తీర్థ చారి ఆధ్వర్యంలో భాగవత సప్తాహ, పురాణ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగవత పురాణ ఇతిహాసాలు మానవాళికి దారి చూపుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఆయనను సురేంద్ర చారి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన పండిత దంపతులను స్వామి వారి శేష వస్త్రంతో పట్వారి అరవింద్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పండితులు పాల్గొనగా అక్షయ చారి పట్వారి అరవిందరావు మధుసూదనాచారి శశాంకదాస్ రమేష్ రవి చంద్రశేఖర రావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీరామరక్ష స్తోత్రం పుస్తకం ఆవిష్కరించిన జడ్జి స్వాతి గౌడ్

గజ్వేల్ అక్టోబర్ 14 ( ప్రజా గొంతుక)సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని గత 30 సంవత్సరాలనుండి వేలాది భక్తులచే కోట్లాది సంఖ్యలో రామ నామాలను లిఖించి ముందుకు పోతున్న శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ సేవలను గుర్తించిన భద్రాచలం దేవస్థానం శ్రీరామరక్ష స్తోత్రం పారాయ పుస్తకాలను అందించింది. మంగళవారం గజ్వేల్ లోని సరస్వతీ శిశు మందిర్ విద్యాలయంలో ప్రిన్సిపల్ జ్యుడీషియల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.... శ్రీరామకోటి భక్త సమాజాన్ని స్థాపించి కోట్లాది రామ నామాలను వివిధ గ్రామాల నుండి అన్ని వర్గాల భక్తులచే లిఖింపజేయడం రామకోటి రామరాజు కృషి అభినందనీయం అన్నారు. అలాగే భద్రాచల దేవస్థానం అందించిన శ్రీరామరక్ష స్తోత్ర పారాయణ పుస్తకం భక్తులకు ఉచితంగా అందించడం రామకోటి రామరాజు రామ భక్తికి నిదర్శనం అన్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందన్నారు.అఖిల భారత సామరస్యతా కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ.... భద్రాచలం నుండి గోటి తలంబ్రాలు తీసుకొచ్చి అన్ని గ్రామాల భక్తులచే వడ్లను ఒలిపించి భద్రాచలం అందించడం, తిరిగి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి ఇవ్వడం అన్నది కష్టంతో కూడుకున్న పని అయినా కూడా భక్తితో రామకోటి రామరాజు చేయడం ఆయన భక్తికి నిదర్శనం అన్నారు.30 సంవత్సరాలనుండి సేవా చేస్తూనే ఉన్నా రామకోటి రామరాజు కళలు కన్న రామకోటి స్థూప నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే స్పందించి స్థలం ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ...గత 30 సంవత్సరాలనుండి రామకోటి రామరాజు చేస్తున్న సేవలను భద్రాచల దేవస్థానం గుర్తించి మరో భక్త రామదాసుగా కీర్తించడం అలాగే భద్రాచలం కళ్యాణానికి గోటి తలంబ్రాలు మన తెలంగాణ ప్రాంతం నుండి పంపించే అవకాశం ఇవ్వడం ఎంతో గర్వకారణం అన్నారు. సామాజిక సామరస్యత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ....రామ నామం అమోఘమైనది అటువంటి నామాన్ని నేడు కోట్లాది భక్తులచే లిఖింపజేపించి వారికి ముక్తి మార్గాన్ని చూపించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పండరి, సరస్వతీ శిశు మందిర్ ప్రిన్సిపల్ హరిజీవన్, విశ్వతేజ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కొదారి రాజు, లాయర్ నాగిరెడ్డి, రామకోటి సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మత ప్రచారం చేస్తున్న ప్రవేట్ పాఠశాల మీద చర్యలు తీసుకోవాలి







ప్రజా గొంతుక వర్ధన్నపేట అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో ఏసిపి గారికి ప్రవేట్ పాఠశాల మీద ఫిర్యాదు చేయడం జరిగింది వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని ప్రైవేటు పాఠశాల నిబంధన విరుద్ధంగా పాఠశాలలో మత బోధనలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తుంది. విద్యార్థులకు చర్చి ఫాదర్ తో మత ప్రార్థన చేయించడం నిబంధనలకు విరుద్ధం ఇలాంటి సంఘటనలకు కారణమైన ఈ యొక్క పాఠశాల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్ల అజయ్ మరియు కార్యకర్తలు అరుణ్, లోకేష్ పాల్గొనడం జరిగింది




# పేకాట రాయులు 12 మంది అరెస్ట్

## జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 14)మంగళవారం రోజు (14.10.2025) విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పాపన్నపేట్ మండలం యూసుఫ్‌పేట్ గ్రామ పరిధిలోని పౌల్ట్రీ ఫారం సమీప ప్రాంతంలో బొమ్మా బొరుసు (జూదం) ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు.ఈ దాడిలో మొత్తం 12 మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకొని, వారివద్ద నుండి రూ. 14,049/– నగదు మరియు 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన వస్తువులు మరియు అరెస్టయిన 12 మంది జూదగాళ్లను పాపన్నపేట్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ.డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ %–జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని, కష్ట పడకుండే ఏది ఊరికే రాదని అన్నారు, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలి అని తెలిపారు.

4

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం 15 అక్టోబర్ 2025

## రాబోయే పదవ తరగతి పరీక్షల్లో
### విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలి



జిల్లా విద్యాశాఖ అధికారి.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 14 అక్టోబర్ 2025. చెన్నారావుపేట మండలం లోని కేజీబీవీ పాఠశాలను, మంగళవారం ( 14 అక్టోబర్ 2025 ) రోజున జిల్లా విద్యాశాఖ అధికారి బి.రంగయ్య నాయుడు ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు,ఉపాధ్యాయుల హాజరు , పలు రకాలైన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయుల తరగతి బోధనను, పాఠశాల లోని వంట గది ని పరిశీలించి , విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ను పెట్టాలని తెలిపారు.పాఠశాల లో వున్న స్టోర్ రూం ను తనిఖీ చేసి తాజా కూరగాయలు , వంటనూనె లను పరిశీలించారు.అలాగే ఐ ఎఫ్ . ఎల్ ప్యానెల్ ,ఖాన్ అకాడమీ,సైన్స్ ల్యాబ్ ల గురించి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.అలాగే వికసిత భారత్ బిల్డ్ దాన్ 2025 ప్రకారం పాఠశాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షలలో పదవ తరగతి విద్యార్థులు ప్రతిభను కనబరిచి , అధిక మార్కులు సాధించాలని తెలిపారు. జయముఖీ కాలేజ్ యందు ఫిజికల్ సైన్స్ మరియు మ్యాథ్స్ ఉపాధ్యాయులు కు డిజిటల్ లెర్నింగ్ పై జరుగుతున్న ఒరియెంటేషన్ తరగతులను ప్రారంభించారు.ఈ సదవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్ తేజ , కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి ,ఉపాధ్యాయునిలు రాజేశ్వరి,యశోద, సి అర్ పి సంపత్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ వినియోగం పెంపే లక్ష్యం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మంగళవారం జరిగిన సౌర విద్యుత్ అవగాహన సదస్సు విద్యుత్ సబ్ ఇంజనీర్ నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రతి ఇంటికి సౌర విద్యుత్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం అమల్లోకి వచ్చిందని తెలిపారు ఈ క్రమంలో రెడ్కో జిల్లాల్లో అధికారులు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారుఇదే దిశగా రెడ్కో జిల్లా నేతృత్వంలో పలు గ్రామాల్లో సౌర విద్యుత్ వినియోగంపై సమావేశాలు జరిగాయని అందులో భాగంగానే విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడానికి, పర్యావరణ పరిరక్షణకు సౌరశక్తి వినియోగం అవసరమని సౌర విద్యుత్ వినియోగం పెంచడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయని, పౌరులు సబ్సిడీతో సులభంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని అయన అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను పొందడానికి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు ప్రతీ గ్రామం కనీసం పది ఇళ్లలో అయినా సోలార్ ప్యానెల్స్ అమర్చడం లక్ష్యంగా అధికార యంత్రాంగం కృషి చేస్తోందని , విద్యుత్ వినియోగం తగ్గించడం ద్వారా భవిష్యత్తులో ప్రజలకు ఆర్థిక భారం తగ్గించాలని ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నయని అన్నారు ఎక్కువ సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకున్న గ్రామానికి ప్రభుత్వం ప్రోత్సాహంగా ఒక కోటి రూపాయలు ఆ గ్రామ అభివృద్ధి కోసం ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు బొగ్గు దారా వచ్చే కరెంటు వల్ల పర్యావరణం నష్టం కలుగుతుందని, నీటి డ్యాములతో ఖర్చు అధికమవుతుందని, సోలార్ భారత భూభాగానికి అనుకూలంగా ఉందని సూర్యగ్రహానికి భూగ్రహం దగ్గరగా ఉండటం వల్ల వేడి ఎక్కువగా ఉంటుందని ఇది మనకు ఒక వరం లాంటిదని అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నయని ఆయన అన్నారు జిల్లాలో సోలార్ కోసం తెలంగాణ రెడ్ కో పథకం కింద గ్రామాలను ఎంపిక చేయడం కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పడి ఆ కమిటీ ఎంపిక చేసిన గ్రామాలలో నెక్కొండ ఒకటని ఆయన అన్నారుత్వరలో ప్రభుత్వం రైతుల కోసం పీఎం కుసుమ అనే పథకం ద్వారా పెంపు మోటార్లకు సోలార్ ద్వారమర్చే కార్యక్రమం అన్ని వర్గాల రైతులకు ఇవ్వనున్నదని ఆయన తెలిపారు ఈ పథకానికి మూడు కిలో వాట్ల వరకు సబ్సిడీ పోను మిగతా డబ్బులు బ్యాంకులు ఈ రుణానికి బ్యాంకు ఎలాంటి షరతులు లేవని ఆయన అన్నారుకార్యక్రమంలో సోలార్ ఫీల్ అధికారి నవీన్, నెక్కొండ నగర పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, పిఎసిఎస్ సీఈవో మోడెం సురేష్ , కుసుమ చెన్నకేశవులు, చల్ల నవీన్ రెడ్డి, తోట సాంబయ్య ,కదురు సాంబయ్య, తోకల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్‌కు సాంకేతిక అధికారిగా
## ఎడ్మ శ్రీను యాదవ్ ఎంపిక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- వరంగల్ జిల్లా జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 16 నుండి 18 వరకు జరగనున్న ఇండియన్ ఓపెన్ అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు ఎడ్మ శ్రీను యాదవ్ సాంకేతిక అధికారిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శ్రీను యాదవ్ మాట్లాడుతూ, "తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణికి, టెక్నికల్ కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు సాంకేతిక అధికారిగా ఎన్నిక కావడం పట్ల సీనియర్ క్రీడాకారులు, గ్రామస్థులు, అలాగే అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రధాన రహదారి సమస్యపై అఖిలపక్ష సమావేశం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం చర్ల ప్రధాన రహదారి సమస్యపై భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని రాజకీయ పార్టీలు, ఆదివాసి, దళిత, సామాజిక సేవ, ప్రజా సంఘాలను కలుపుకొని ఈ నెల 16న భద్రాచలంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని, ఇసుక లారీలు వల్ల ధ్వంసమైన భద్రాచలం చర్ల ప్రధాన రహదారి పునర్నిర్మాణం కై పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. పూర్తిగా ధ్వంసమైన రహదారి పై ప్రయాణాలు చేసి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. మంగళవారం ములకపాడు సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక అమ్మకం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా, రోడ్ల సమస్య పరిష్కారం చేయడం లో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గతనెల ప్రజల ప్రాణాలను రక్షించాలని, ధ్వంసమైన రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లో రాస్తారోకోలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశామన్నారు, అదేవిధంగా ములకపాడు నుంచి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర తలపెట్టామని, స్థానిక ఎన్నికల వల్ల తూరుబాక వరకు 12కిలోమీటర్లు పాదయాత్ర జరిగిందని అన్నారు,అదే రోజు భద్రాచలం సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామన్నారు, నియోజకవర్గ ఎమ్మెల్యే , ఎంపీ లు సమస్య పరిష్కారం కోసం ఏమాత్రం కృషి చేయకపోవడంతో రహదారుల పరిస్థితి ఇంకా దిగజారిందని అన్నారు,ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారం కోసం ఈనెల 16వ తేదీన భద్రాచలం,చర్ల, దుమ్ముగూడెం మండలాలతో కలిపి నియోజకవర్గ స్థాయిలో భద్రాచలంలో అఖిలపక్ష పార్టీలు, ఆదివాసీ,దళిత, సామాజిక, ప్రజా సంఘాల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అఖిలపక్ష సమావేశంలో భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తామని ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్ల సమస్య పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వం దిగి రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టక పోవడం విచారకరమని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,ఎజె రమేష్, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య,రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ,గడ్డం స్వామి,సున్నం గంగ,బండారు శరత్,కొర్సా చిలకమ్మ, మండల పట్టణ కమిటీల కార్యదర్శి వర్గ సభ్యులు డి.లక్ష్మి, ఎలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, వాగే ఖాదర్ బాబు, కొమరం చంటి,కారం నరేష్,బండెల చంటి, దొడ్డి హరినాగవర్మ,నవీన్,వైవి రామారావు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు త్వరలోనే
## పరిష్కారం పొందనున్నాయి

ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను త్వరలోనే పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ (హౌసింగ్ డిపార్ట్మెంట్) అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, ఇరిగేషన్ డి.ఈ., ఏ.ఈ.లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, నిర్మాణ సమస్యలు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించబడింది. సమస్యలను త్వరగా గుర్తించి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలంటూ సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ,
## షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

జగిత్యాల జిల్లా అక్టోబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 23 వ తేదీ సాయంత్రంలోగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను, షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయలని,జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫోటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన
## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.



బిజెపి నాయకుడు తంగెల్ల వెంకటేష్ చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకుడు తంగెళ్ల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక బీజేపీ నాయకులు పరిశీలించారు, ఈ సందర్భంగా నష్టపోయిన రైతులతో మాట్లాడి వివరాల తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షుడు నెట్టు అంజయ్య,నాయకులు పరకాల జగదీష్ గౌడ్,యాట సత్తయ్య,పగిళ్ల అంజిరెడ్డి, రైతులు కాటం యాదయ్య, కాటం గోరయ్య,గంగాదేవి నరసింహ,కాటం స్వామి, మంద చంద్రశేఖర్ కొండ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.





## డింపి ఐటిఐ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి గుర్తింపును రద్దు చేయాలి.

పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా. ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల మంగళవారం పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కలిసి పట్టణంలోని రాంనగర్ లో డీంపి ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని ధర్నా నిర్వహించినారు విద్యార్థులకు మద్దతుగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు టి శ్రీకాంత్ మాట్లాడుతూ డింపి కళాశాల విద్యార్థుల దగ్గర నుండి యాజమాన్యం డబ్బులు తీసుకుని సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండడంతో చదువు అయిపోయినప్పటికీ కూడా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రిన్సిపల్ చైర్మన్ కాలం వెళ్లదీస్తున్నారు. అని విద్యార్థులు కళాశాల చైర్మన్ వచ్చిన సందర్భంగా యాజమాన్యాన్ని సర్టిఫికెట్లు అడగగా నేను ఇవ్వను అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో విద్యార్థులు పోలీసులకి ఫిర్యాదు చేసినారు అనంతరం కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడినారు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేవరకు ఆందోళనను కొనసాగిస్తామని హెచ్చరించినారు

## ఇసుక అక్రమ రవాణా

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 14/ కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెనగడప గ్రామపంచాయతీ పరిధిలో గల ముల్గుగూడెం రిజర్వు అటవీ ప్రాంతం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను ఫారెస్ట్ అధికారులు పట్టివేత . నిత్యం జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై వచ్చిన సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తమై ఈ చర్యలు తీసుకున్నారు. ముల్గుగూడెం రిజర్వు అడవి ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు అటవీ శాఖకు విశ్వసనీయ సమాచారం ప్రకారం. అటవీ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో, అనుమతులు లేకుండా ఇసుక లోడుతో తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను అటవీ సిబ్బంది . స్వాధీనం చేసుకొని దానిని 14వ నెంబర్ ఫారెస్ట్ కార్యాలయమునకు తరలించారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినందుకు గాను, సంబంధిత వ్యక్తులపై అటవీ చట్టం కింద అధికారులు కేసు నమోదు చేశారు.అడవి వనరులను దోచుకోవడం, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడం వంటి అంశాలపై అధికారులు విచారణ చేపట్టారు.ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న పూర్తి వివరాలు, ఇతర వ్యక్తుల ప్రమేయంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని అటవీ శాఖ అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.





## టీయుఎఫ్ఐసి జనరల్ ఫండ్ తో చేపట్టిన రోడ్లు డ్రైనేజీ పనులు ప్రారంభించాలి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల పట్టణం లో అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఏం ఎల్ ఏ మాట్లాడుతూ పట్టణం వివిధ వార్డులలో టీ యు ఎఫ్ ఐ సి జనరల్ ఫండ్ తో చేపట్టిన రోడ్లు డ్రైనేజీ పనులు వర్షాల వల్ల పనులు నిలిచిపోయాయి అట్టి పనులు రేపటి నుండి యదావిధిగా ప్రారంభించాలి అన్నారు ప్రజలకు అత్యవసరం ఉన్న చోట పనులు త్వరిత గతిన ప్రారంభించాలీ.పలు సమస్యలు,వివిధ కారణాలతో నిలిచిపోయిన కొన్ని పనులు వేరే వార్డులకు,వార్డులో ఇతర ప్రాంతాలకు మార్చాలని అన్నారు.నాణ్యతతో పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని,పూర్తి అయిన పనులకు త్వరిత గతిన బిల్లులు చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డి ఇ లు ఆనంద్ వరుణ్ ఏ ఇ లు శరన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకనగర్‌లో మూడో రోజు పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- వినాయకనగర్ యుపిహెచ్సి పరిధిలోని రేణుకనగర్, మధురనగర్, శ్రీ కాలనీ హిట్స్, జె.జె. నగర్, వాజపేయి నగర్ వంటి పలు కాలనీల్లో మూడో రోజు పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి చిన్నారి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించుకోవాల్సిందిగా వైద్య అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్నారులను పోలియో వ్యాధి నుండి రక్షించడమే ఈ కార్యక్రమం లక్ష్యం అని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వినాయకనగర్ యుపిహెచ్సి సూపర్వైజర్ కేజియా, ఏఎన్ఎం వి. మంగ, ఆశావర్కర్లు ఝాన్సీ, స్వరూప, సరిత, యాకలక్ష్మి, జ్యోతి,నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## వాలీబాల్ క్రీడల్లో సత్తాచాటిన సాల్విడ్ పాఠశాల విద్యార్థులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా మండలం సాల్విడ్ పాఠశాల విద్యార్థులు 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో అండర్ 14 బాలికల విభాగంలో పరిగి జోన్ రన్నర్ గా అండర్ 17 బాలికల విభాగంలో పరిగి జోన్ విన్నర్ గా నిలవడం జరిగింది.పరిగి జోన్ జట్టు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాల్విడ్ నుండి పాల్గొన్న విద్యార్థులు అండర్ 14 విభాగంలో కె.లావణ్య,అండర్ 17 బాలికల విభాగంలో కే.సింధు ఎం.ఐశ్వర్య ముగ్గురు విద్యార్థులు బుధవారం రోజు నుండి రంగారెడ్డి జిల్లా కుషాయిగూడలో జరిగే 3 జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ కు ఎంపిక కావడం జరిగింది. వికారాబాద్ జిల్లా స్థాయిలో పాఠశాల నుండి పాల్గొన్న పదిమంది విద్యార్థులను మరియు రంగారెడ్డి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కేశవులును పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రామచందర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంతోష, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వయం ప్రకాష్, తులసి నాయక్,వెంకటేష్,రమేష్ కుమార్,నసీరుద్దీన్,ప్రసాద్, మరియు సంతోష్,పాల్గొన్నారు.

## ప్రధమ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ




భువనగిరి అక్టోబర్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 17 న జరుగు కార్మిక హక్కుల పోరాట సంఘం (%ఖవూూ%) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు పోస్టర్ ను ఆ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రాష్ట్ర కల్లెం ప్రసాద్ తో పాటు నాయకులు మంగళవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారుముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళ్లు అర్పించారుఈ సందర్భంగా కల్లెం ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టలను రద్దుచేసి నాలుగు లేబర్ లు తీసుకురావడం వల్ల దేశ వ్యాప్తంగా 44 కోట్లమంది సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల జీవితాలు ప్రమాదంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారుమనుస్మృతి పోలిన మోదీ కొత్త కోడ్ ల వల్ల కార్మికులు బిచ్చగాళ్లుగా మారుతున్నారని అన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల %జీూజ% రాష్ట్ర నాయకులు సంగిశెట్టి.క్రిష్టాఫర్, ఎర్ర జాన్సన్‌బాకారం లవణ్య, ఒగ్గిరాల సుజ్జి, కొండపురం శ్రీనివాస్, వలమల్ల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి శివధర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన



పైళ్ల మల్లారెడ్డి హైదరాబాద్ అక్టోబర్ 14 ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర నూతన %ణ+ూ% శివధర్ రెడ్డిని మంగళవారంఆయన నివాసంలో మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలిపినయాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పైళ్లమల్లారెడ్డి వారి కుమారుడు పైళ్ళసాకేత్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పుషగుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు



## పోషణ మాస కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

ప్రజాగొంతుక / కేసముద్రం /అక్టోబర్ /14 కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని రైతు వేదిక నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించిన మేరకు పోషణ మాసం కార్యక్రమం ఉమ్మడి కేసముద్రం మండలంలోని నాలుగు క్లస్టర్ల ను కలిపి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది. గర్భిణీ స్త్రీ పేరు నమోదు చేసిన నాటినుండి పోషణ గురించి వివరిస్తూ ఏ సమయానికి ఏ టీకాలు తీసుకోవాలో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్య రాకుండా గర్భిణీ స్త్రీలు నార్మల్ డెలివరీ అయ్యేటట్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని. పిల్లలు జన్మించి తర్వాత వారికి పోలియో మరియు ఇతర టీకాలు సరియైన సమయానికి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలియో రహిత ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు అయ్యే దిశగా పనిచేయాలని, 18 సంవత్సరాలు నిండకుండా బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా చైల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారంగా చిన్న పిల్లలను పనిలో ఉండకుండా బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు విక్రయించకుండా, మరియు అబార్షన్లు చేసుకోకుండా చూడాలని, ఆడపిల్లలను సంరక్షించే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సంబంధించిన గుడ్లు, పాలు, తప్పు దినుసులు, బాలామృతం వారికి అందే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ శిరీష, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, కేసముద్రం %జూప్త్రష% డాక్టర్, ఏవో వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, బండారు వెంకన్న, దస్రు నాయక్, బండారు దయాకర్, అంగన్వాడి సూపర్వైజర్లు దుర్గ, ప్రేమ జ్యోతి, పద్మావతి, విజయ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## శివాలయం నిర్మాణానికి 1 లక్ష 25 వేలు విరాళం

శివరామలింగేశ్వర దేవస్థానం శివాలయం నిర్మాణానికి ఎన్నారై బుయ్యని రాఘవేందర్ రెడ్డి1 ఒక లక్ష రూపాయలు విరాళం.ఎన్నారై భార్గవ్ చౌహన్ న్యూ జెర్సీ సిటీ అమెరికా 25 వేల రూపాయలు శివాలయానికి విరాళం ఇవ్వడం జరిగింది.అమెరికాలో ఉంటూ దేవాలయ నిర్మాణానికి విరాళం ఇచ్చి ఆధ్యాత్మికంగా శివ భక్తి చాటి అందరికీ ఆదర్శంగా నిలిచిన అమెరికా యువ మిత్రులకి ప్రత్యేకంగా ధన్యవాదాలు.పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులుఘనపూర్ రాఘవేందర్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):







వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఘనాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివరామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి ఎన్నారై యువ మిత్రులు బుయ్యని రాఘవేందర్ రెడ్డి,భార్గవ్ చౌహన్ కలిసి 1 లక్ష 25 వేలు విరాళం అందించారు.ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ విదేశాల్లో జాబ్ చేస్తూ పుట్టిన గడ్డ ఆధ్యాత్మికంగా పలు సేవా కార్యక్రమంలో మేము సైతం అంటూ ముందుకు వచ్చి డొనేషన్ చేసి ఇక్కడి ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీని నుండి వారికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం15అక్టోబర్2025

# ప్రజల ప్రాణాలను కాపాడే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం





ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగగిరి ఆవరణలో ఆరోగ్య సిబ్బందికి "సిపిఆర్%-%కార్డియో పల్మనరీ రిససిటేషన్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ సీపీఆర్ అనేది గుండె ఆగిపోయిన వ్యక్తికి తక్షణం ప్రాణరక్షణ చర్య చేయడానికి ఉపయోగించే పద్ధతనీ గుండె దడ ఆగిపోవడం లేదా శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఛాతీపై ఒత్తిడి మరియు కృత్రిమ శ్వాస ఇచ్చి ప్రాణాలను కాపాడవచ్చనీ,ఒక వ్యక్తికి గుండె దడ ఆగినప్పుడు మొదటి కొన్ని క్షణాలు అత్యంత కీలకమని ఆ సమయంలో సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం 2%-%3 రెట్లు పెరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ ఈ ప్రాథమిక నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్.పద్మ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం,నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ,శివకుమార్,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ మహిళ ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడు పదవి ఎస్సీలకి ఇవ్వాలి.. నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: నల్గొండ జిల్లా: నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం నల్గొండ డిసిసి అధ్యక్షుడు పదవి టిపిసిసి జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య కి కేటాయించాలని ఏఐసీసీ అబ్జర్వర్ మహంతి బిస్వాల్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అల్లంపల్లి జానయ్య, నకరేకంటి సైదులు మాదిగ, బూడిద విజయ్, తక్కలపల్లి సైదులు, కొండ భాస్కర్, వీరయ్య, మెండే వెంకన్న, పోలే రవి, ఎడవల్లి రంజిత్, గార్లపాటి గోవర్ధన్, అనుముల అంజి, నరేందర్, సింగారపు నాగేష్, పోలే మధు, శేఖర్, కొండల్, రమేష్, శ్రీరాములు, రామాంజి, వెంకన్న, నాగరాజు, అనిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించడం తిరోగమన చర్య."డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్రబాను"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:14:: మద్దూరు న్యూస్::ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి పాఠశాలలను తనికి చేయాలనే నిమిత్తం ఉపాధ్యాయులతో పర్యవేక్షణ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైనది కాదంటూ, ఇది పాఠశాల విద్యారంగానికి తిరోగమన చర్య అని, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్రబాను మద్దూరు మండల కేంద్రంలోని నిర్వహించినటువంటి మండల కమిటీ సమావేశంలో అన్నారు.విద్యార్థులకు పాఠశాలలో విద్యాబోధన చేయాల్సిన ఉపాధ్యాయులు పర్యవేక్షణ పేరుతో పాఠశాలలకు దూరంగా ఉంటే విద్యాబోధన కుంటుపడుతుందని, అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 1.474 మంది ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి విద్యార్థులకు విద్యాబోధన నుండి దూరం చేయడం ఏమిటని ప్రశ్నించారు. కావున ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీగా ఉన్న డీఈవో, డిప్యూటీ డిఈఓ, ఎంఈఓ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసి తద్వారా పాఠశాలలో పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులను వివిధ బోధనేతర కార్యక్రమాల నుండి దూరంగా ఉంచి విద్యార్థులకు తగు న్యాయం జరిగేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు బి నర్సింలు, సంపత్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశాన్నంటిన బంగారం ధర



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:14బంగారం ధర అంతు చిక్కకుండా ఆకాశన్నంటుతుంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలు బంగారం కొనుగోలు చేసే పరిస్థితిలు లేకుండా పోయాయి. రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో మహిళలు అందోళన చెందుతున్నారు.మంగళవారం ఒక్కరోజే తులం బంగారం కు వేల రూపాయలు పెరిగి ఆల్ టైం రికార్డును సృష్టించింది. 24 క్యారెట్స్ 100 గ్రాముల బంగారం ధర మంగళవారం ఒక్కరోజే 32,800 పెరిగింది.24 క్యారెట్స్ 10 గ్రాముల (తులం) బంగారంకు 3,280 రూపాయలు పెరిగి 1,28,680 రూపాయలకు చేరింది. 22 క్యారెట్స్ బంగారం ధర 100 గ్రాములకు మంగళవారం ఒక్కరోజే 30 వేల రూపాయలు పెరిగింది. అదేవిధంగా 10 గ్రాముల తులం బంగారం ధర 3,000 రూపాయలు పెరిగి 1,17,950 రూపాయలుగా ఉంది.పెరిగిన ధరలు తెలుగు రాష్ట్రాలలోని హైదరాబాద్ నగరంతో పాటు ప్రధాన పట్టణాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి



## రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకుతీసుకురావాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా ప్రతినిధి/షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్: 14 రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె కనగల్ మండలం దోరేపల్లి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దోరేపల్లి కొనుగోలు కేంద్రానికి పెద్ద మొత్తంలో దాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రానికి విశాలమైన స్థలాన్ని చూడాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు.రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై టార్పాలిన్ లు కప్పి ఉంచాలని తెలిపారు. తగినంత తేమశాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్వాహకులు ప్రతిరోజు తేమ శాతం వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనాలని నిర్వాహకులకు సూచించారు.

# ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన




ప్రజల భద్రత %-% ప్రభుత్వ రక్షణనల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:14 హాలియా పురపాలక సంఘం పరిధిలోని ప్రజలందరికీ ఆర్థిక భద్రతను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం గురించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.ప్రత్యేకంగా డెలివరీ బాయ్స్, కొరియర్ సిబ్బంది,మరియు మోటార్‌సైకిల్ ద్వారా జీవనోపాధి పొందే వ్యక్తులువంటి వృత్తుల్లో ఉన్నవారు ఈ పథకాన్ని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేయబడింది.రోజువారీగా రహదారులపై వాహనాలతో సేవలందించే వారికి ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉండటం వలన, ఈ పథకం వారికి అత్యంత ఉపయోగకరమైనదిగా నిలుస్తుంది.కేవలం ?20 వార్షిక ప్రీమియంతో ప్రమాదవశాత్తు మరణం లేదా అంగవైకల్యం సంభవించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భద్రత లభిస్తుంది.పథకం వివరాలు:భీమా రక్షణ ప్రమాదవశాత్తు మరణం లేదా పూర్తిస్థాయి అంగవైకల్యం %- ?2,00,000/- పాక్షిక అంగవైకల్యం %- ?1,00,000/- ప్రీమియం సంవత్సరానికి కేవలం ?20 మాత్రమే (రోజుకు సుమారు 5 పైసలు) బ్యాంకు ఖాతా నుండి ఆటోమేటిక్‌గా డెబిట్ అవుతుంది అర్హతలు వయస్సు 18 నుండి 70 సంవత్సరాలు మధ్య ఉండాలిబ్యాంకు ఖాతా తప్పనిసరి ప్రతి సంవత్సర జూన్ 1 నుండి మే 31 వరకు భీమా రక్షణ అమలులో ఉంటుందిభీమా ముగింపువయస్సు 70 సంవత్సరాలు పూర్తయినప్పుడు బ్యాంకు ఖాతాలో నిధులు లేని సందర్భంలో లేదా బ్యాంకు ఖాతా మూసివేయబడినప్పుడుప్రజలకు విజ్ఞప్తి:హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ"ప్రతిరోజూ రహదారులపై పనిచేసే డెలివరీ బాయ్స్, కొరియర్ సిబ్బంది వంటి వర్గాలు తమ కుటుంబ భవిష్యత్తును భద్రపరచుకోవడం కోసం ఈ పథకంలో తప్పనిసరిగా నమోదు కావాలి. కేవలం రూ.20తో రూ.2 లక్షల వరకు భీమా రక్షణ పొందవచ్చు. ఇది ప్రమాద రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అత్యంత ప్రయోజనకరమైన పథకం." అని తెలిపారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా 29 కోట్లకు పైగా ప్రజలు ఈ పథకంలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు.హాలియా పురపాలక పరిధిలోని పౌరులందరూ తమ సమీప బ్యాంకు శాఖల ద్వారా లేదా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా %భామీద్% పథకంలో చేరి ఈ ప్రభుత్వ భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.హాలియా పురపాలక సంఘం, హాలియామున్సిపల్ కమిషనర్‌లిలిఎం. రామదుర్గా రెడ్డిప్రజల భద్రత %-% ప్రజల బాధ్యత. కేవలం ?20తో జీవితానికి రక్షణ!

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



వలిగొండ అక్టోబర్ 14 ప్రజా గొంతుక వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి అరూరు తుర్కపల్లి వేములకొండ వెంకటాపురం గుర్నాథ్ పెల్లి పలు గ్రామాలలో సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం వలన రైతులు మార్కెట్లో పోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయి వరదల కొట్టుకుపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో లబో దిబో అంటూ కన్నీరు పెట్టడం జరిగిందని వెంటనే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి ప్రభుత్వాన్ని కోరారు




## ఓట్ చోర్ సంతకాల సేకరణ సమతా ప్రకాష్

ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ విజయవంతం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14)–మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్మహేశ్వరం నియోజకవర్గం అత్యధికంగా సంతకాల సేకరణ జరిగింది.సామాజిక న్యాయం కోసం ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు జ్యోతి భీమ్ భరత్ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే ఓట్ చోరీ కి వ్యతిరేక పోరాటానికి మద్దతుగా ప్రతి గ్రామంలో 100 సంతకాలు సేకరించామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ రాష్ట్రంలోనే మన జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని తెలుపుతూ మహేశ్వరం కాన్స్టెన్సీ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 10 వేల పైచిలుకు సంతకాల సేకరణ జరిగినట్టు తెలిపారు సంతకాల సేకరణ యొక్క లిస్టును ఈరోజు గాంధీభవన్లో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి బింబారత్ కి అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షురాలు అమృత నాయుడు మీర్పేట్ అధ్యక్షురాలు పద్మశ్రీ కందుకూరు మండల అధ్యక్షురాలు కవితా రెడ్డి సుశీల ప్రభావతి రవళి సంగీత అరుణ రమాదేవి రజిత నాయకులు మొదలు కార్యకర్తలు పాల్గొన్నారు

## పొంగి పొర్లుతున్న మురికి కాలువ.



ఎన్ని సార్లు చెప్పిన స్పందించని పంచాయతీ కార్యదర్శి శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 14:మెదక్ జిల్లా.శివంపేట మండలం, గంగాయిపల్లి గ్రామం ఎస్సి కాలనిలో డ్రైనేజి నిండి రోడ్డు మీదకు వస్తూ ఉండడంతో దుర్వాస వ్యాపించి భరించలేకపోతున్నామని ఈ సమస్య పరిష్కరించమని పంచాయతీ కార్యదర్శి కి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవటం లేదని కాలనీ వాసులు తెలిపారు.

## విద్యార్థులు డ్రగ్స్ దూరంగా సైబర్

### నేరాల పట్ల అవగాహన ఉండాలి. సి ఐ గోవింద్ రెడ్డి




ప్రజా గొంతుక మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉదయం 11 గంటలకు శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సుమారు 1000 మంది విద్యార్థులతోమేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల అవగాహన ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సమాజంలో జరిగే మంచి చెడు పట్ల అవగాహన పెంచుకోవాలి. అలాగే తల్లిదండ్రులను పెద్దలను గౌరవిస్తూ సమాజంలో మిగతా వారికి ఆదర్శంగా నిలబడాలి. అలాగే మన సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ కు దూరంగా ఉండాలి అన్నారు. ఎక్కడ సమాజాన్ని చెడు కలిగించే దాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలి.

ఎక్కడ సమాజాన్ని చెడు కలిగించే దాన్ని క్రుకటి వేళ్ళతో ఖండించాలి. మరొక ముఖ్యమైన అంశం సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉంటూ టెక్నాలజీని పట్ల అవగాహన కలిగి ఉండి టెక్నాలజీని మంచి అంశాలతో మాత్రమే జోడించి సమాజానికి ఉపయోగపడే విధంగా నడుచుకోవాలని అన్నారు. తద్వారా మీ ఉన్నతమైన చదువు మీకు మీ కుటుంబానికి మీ తల్లిదండ్రులకు తద్వారా సమాజానికి గొప్ప మెసేజ్ ఇచ్చే విధంగా మీరు ఎదగాలని కోరుకుంటున్నాను అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు తదితరులు పాల్గొనడం జరిగినది

## హాలియా మున్సిపాలిటీలో కుక్కల బెడద



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్:14 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద చాలా ఎక్కువ గా ఉంది వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరగడంతో వృద్ధులు, చిన్న పిల్లలు స్కూలు కి వెళ్ళాలన్న చాలా ఇబ్బంది గా ఉంది అని హాలియా మున్సిపాలిటీ వాసులు పిల్లలు కుక్కల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## పశువులకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమమువిజయవంతంచేయాలి



జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధి అక్టోబర్ 14) మెదక్ జిల్లా వ్యాప్తంగా 152524 పశువులు ఉండగా అందులో 48,909 ఆవు జాతి గేదెలు ఉండగా,103615 గేదె జాతి పశువులు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా సిబ్బంది 46 బృందాలుగా ఏర్పడి వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ..ఈ నెల 15 తేదీ నుండి వచ్చే వచ్చేనెల 14 తారీకు వరకు మెదక్ జిల్లాలో అన్ని గ్రామాల్లో జరిగే పశు వులకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గోజాతి, గేదె జాతి పశువులు కలిగిన రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు నెలల పైబడిన గోజాతి, గేదజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం ద్వారా పశు వుల సురక్షితంగా ఉంటాయన్నారు.

### డా.జే.ప్రసన్న కుమారి ని ఘనంగా సన్మానించిన

## క్రాఫ్ట్ టీచర్ లక్ష్మి,మోడల్ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు.

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గ్లోబల్ గ్యాన్ అకాడమీ కడప ఆధ్వర్యంలో కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సహకారంతోగ్లోబల్ ఇంటర్నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డ్స్ 2025 అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తెలంగాణ మోడల్ స్కూల్,గడ్డిపల్లి (సూర్యాపేట జిల్లా)ప్రిన్సిపాల్ డా.జే.ప్రసన్న




కుమారి అందుకోవడంతో మంగళవారం జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ హుజూర్ నగర్ క్రాఫ్ట్ టీచర్ కే లక్ష్మి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమక్షంలో ఆమెను ఘనంగా సన్మానించుకున్నారు



## కష్టపడ్డ వారికే పార్టీ పదవులు..

అందరి ఆమోదంతో డిసిసి ఎన్నిక. ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో కుల్కచర్ల, చౌడాపూర్, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కుల్కచర్ల పట్టణంలోని విజయచంద్ర పంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ జిల్లాస్థాయి సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం నిర్వహించడం జరిగింద. ఈ సమావేశంలో ఏఐసీసీ తరపున ఇన్చార్జిగా సూరజ్ సింగ్ ఠాగూర్,టీపీసీసీ నుండి ఎస్టి సెల్ నాయకులు బెల్లయ్య నాయక్ మరియు టీపీసీసీ ఉపాధ్యక్షులు నీలిమ,మరియు వేణు గౌడ్, మరియు శత్రు పాల్గొన్నారు. డిసిసి అధ్యక్ష పదవి గురించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అదేవిధంగా బూత్ స్థాయి కార్యకర్తలతో ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవికారాబాద్ జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎన్నిక ప్రక్రియ పకడ్బందీగా చేపడతామని అన్నారు. డిసిసి పదవి పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి అభ్యర్థుల బలాబలగలను పరిగణలోకి తీసుకొని చేపట్టడం జరుగుతుందని అన్నారు. పార్టీ బలోపేతానికి,పార్టీ విధేయులకే పార్టీ పగ్గాలు అప్పచెప్పడం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు,మండల ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాన్ డియర్ ట్రాక్టర్ వినియోగం వల్ల రైతులకు అధిక లాభాలు

టెరిటరీ మేనేజర్ నటేష్ వలిగొండ అక్టోబర్ 14 ప్రజా గొంతుక ప్రతినిధివ్యవసాయంలో జాన్డియర్ ట్రాక్టర్ వినియోగం వల్ల రైతులు అధిక లాభాలను పొందవచ్చు అని జాన్ డియర్ ట్రాక్టర్ టెరిటరీ మేనేజర్ నటేష్ అన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో జాన్ డియర్ ట్రాక్టర్ గురించి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా 5045 జి పి ట్రాక్టర్ లాంచింగ్ ప్రోగ్రాం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటగా పవర్ స్టీరింగ్ ట్రాక్టర్ కేవలం జన్డియర్ తోనే మొదలైందని, అంతేకాకుండా రైతులకు అధునాతన సాంకేతికతతో మెరుగైన ఫలితాలను అందిస్తూ జన్డియర్ ట్రాక్టర్ అత్యద్భుత ఫలితాలను రైతులకు అందిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టాక్టికల్ మేనేజర్ ఆయుషి, సేల్స్ ఆఫీసర్ అజయ్, డిమాన్స్టేటర్ శివాజీ, వివిసి ట్రాక్టర్స్ జనరల్ మేనేజర్ ప్రజాపతి, వలిగొండ బ్రాంచ్ మేనేజర్ పల్లెర్ల మహేష్, టెక్నీషియన్స్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పోతుగంటి వీరాచారి




ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 14)సూర్యాపేట:నిరంతర సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోనే అతిపెద్ద సాహితీ సంస్థగా పేరుంది,సాహితి చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన మొట్ట మొదటి సాహితీ సంస్థ,నాన్ స్టాప్ కార్యక్రమాలతో 36 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక,తెలుగు భాష,తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం తెలుగు సాహిత్యం, తెలుగుకళల పరిరక్షణ కోసం శ్రీ శ్రీ కళా వేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతరం సాహిత్య సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక, సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త, సాహితీ రత్న డా.పోతుగంటి వీరాచారి,అక్షర సేవలను ,సాహిత్య సంస్కృతిక తపనను గుర్తించి, శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ



ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. టి. పార్థసారథి, రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు,బంధు మిత్రులు అభినందించారు.




## నాయక పోడు జియోగ్రాఫికల్ రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు

ప్రజా గొంతుక అక్టోబర్ 14 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి మండల పరిధిలో మాదారం గ్రామం లో గల నాయకపోడు ట్రైబల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ నందు నాయకపోడు గిరిజన కళలు మరియు చేతి వృత్తులు జాతీయ గుర్తింపు పొందడానికి జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు కొరకు గురునానక్ ఇన్స్టిట్యూట్ టెక్నికల్ క్యాంపస్ ఐపిఎఫ్సి కి మద్దతిస్తుంది అని భారతదేశ సంస్కృతిక వారసత్వాన్ని కాపాడటమే ఈ సంస్థ యొక్క నిబద్ధత అని ఎం శ్రీవత్స అన్నారు. లీగల్ కౌన్సిలర్ జిఐ రిజిస్ట్రేషన్ కి కావాల్సిన డాక్యుమెంటేషన్ను పరిశీలించారు. ఈ సందర్భంగా లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతూ. నాయకపోడు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ అధ్యక్షుడు అంజన్ కుమార్ ఇలా వ్యాఖ్యానించారు జిఐ రిజిస్ట్రేషన్ కళలు మరియు సంస్కృతిని రక్షించడమే కాదు భవిష్యత్ తరాలకు అందించడానికి సహాయపడుతుంది అని. నాయకపోడు ముఖ చిత్రాలు ప్రకృతిలో లభించే ఫోటోలు చెట్ల యొక్క కలప నుండి తయారు చేస్తూ మరియు సహజ సిద్ధమైన రంగులను చేతితో తయారు చేస్తూ నాయకపోడు గిరిజన ఆదివాసీలకి ముఖ్యంగా పూజించే భూ లక్ష్మీదేవర,పంచ పాండవులు పోతురాజు, పెద్ద కొర్రాజులు, చిన్న కొర్రాజులు,పంది రాజు,అశ్వం గుర్రాపోతూ, లేడీ,సింగబోయిడు పూర్వీకుల సాంప్రదాయాలు ఆధ్యాత్మిక నమ్మకాలు మరియు ప్రకృతితో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల బుచ్చయ్య గారు మరియు గ్రామ పెద్దలు గనప సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యూచర్ సిటీ పక్కనే గుంతల రోడ్లు.. కోళ్లపడకల్ ప్రజలకు ఇబ్బందులు

సిద్ధాపూర్ రహదారి గుంతలతో ప్రమాదకరం గ్రామ కార్యదర్శుల పై పని భారం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కోళ్లపడకల్ గ్రామంలో సర్పంచులు లేకపోవడంతో,అభివృద్ధి పనులు ఆగిపోయి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఫ్యూచర్ సిటీకి పక్కన ఉన్న ఈ కోళ్లపడకల్ గ్రామంలో కనీస రోడ్లు కూడా లేవు. ముఖ్యంగా 9,10వ వార్డులో ఈదమ్మ%-%పోచమ్మ గుడి వైపు వెళ్లే రోడ్డులో గుంతలు,నీరు,బురద తో ప్రమాదకర స్థితి ఏర్పడింది,ఇంటిదగ్గర నుంచి పొలానికి,బజార్ కి వెళ్లాలంటే పాదచారులకు ఇబ్బంది తలెత్తుతోంది. అలాగే గ్రామం నుంచి సిద్ధాపూర్ వైపు రోడ్డు గుంతలతో నిండిపోయింది,దీనికి కారణం కంకర్ మిషన్ మరియు ఇటుకల లారీలు, మట్టి%-%ఇసుక తరలించే వాహనాలు, పరిమితికి మించిన లోడు మరియు వేగంతో సిద్దపూర్ టు హైదరాబాద్ స్పీడుకు మించిన లారీలు వేగం, కారణంగా రోజూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## సిపిఆర్ వారోత్సవాల్లోభాగంగా అశ్వాపురం మండలంలో సి పి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/14ఆర్ అవగాహన సదస్సు గౌరవ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా డి ఎం హెచ్ ఆదేశాల ప్రకారం సిపిఆర్ వారోత్సవాల్లో భాగంగా అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అశ్వాపురం జూనియర్ కాలేజీ విద్యార్థులకు మరియు ఎన్ పిహెచ్ ఎస్అశ్వాపురం హైస్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు , డి ఆర్, శివకుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు గుండె జబ్బుల ద్వారానే అవుతున్నాయని, ప్రతి ఒక్కరూ సిపిఆర్ కార్డియో పల్మనరీ ఆర్ ఇ ఎస్యు ఎస్ సిఐ టి ఏటి ఐ ఓ ఎన్. పై అవగాహన పెంచుకొని అత్యవసర సమయంలో మన తోటి వారికి కార్డియాక్ అరెస్ట్ నుండి సిపిఆర్ చేసి, అంబులెన్స్ ద్వారా దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు నిలబెట్టొచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు మరియు విద్యార్థినీ విద్యార్థుల చేత సిపిఆర్.ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పోషకాహారం తీసుకుంటూ ఉప్పును తగ్గించాలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, జీవనశైలి మార్పుల ద్వారానే జీవన శైలి వ్యాధులను అరికట్టవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు కిరణ్ ,రాజేష్ ఏ ఎన్ ఎం ఎస్ తిరుపతమ్మ, శైలజ, ఆశాలు, హై స్కూల్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం15అక్టోబర్2025

# పరామర్శకు వెళ్లి బీజేపీ నాయకుల వాగ్వాదం



భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:ఇటీవల మృతిచెందిన బీజేపీ వేమనపల్లి మండల అధ్యక్షుడు మధుకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన పార్టీ నాయకులు ఒకరినొకరు తిట్టుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు సమక్షంలోనే మాజీ ఎంపీ వెంకటేశ్ నేత, సీనియర్ నాయకుడు గోమాస శ్రీనివాస్ ఇద్దరు అరేయ్, ఒరేయ్ అని తిట్టుకున్నారు. అనంతరం మాజీ ఎంపీని చెంప పగులుద్ది అని శ్రీనివాస్ అనడంతో గుడ్డలూడదీసి కొడుతా అని వెంకటేశ్ నేత ఫైర్ అయ్యారు.

## దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై, నివాళి అర్పించిన

# డాక్టర్ వన్నాల వెంకట రమణ



ప్రజా గొంతుక వరంగల్ రాయపర్తి మండలం సన్నూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి గారి ఇటువల మరణించగా వారి దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు - మాజీ మేయర్ శ్రీ తక్కలపల్లి రాజేశ్వర్ రావు గారు, మాజీ శాసనసభ్యులు శ్రీ వన్నాల శ్రీరాములు గారు, శ్రీ అరూరి రమేష్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ ఏకాంతం గౌడ్ గారు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వర్ రావు గారు, వర్ధన్నపేట మాజీ మండల అధ్యక్షులు శ్రీ కుమార స్వామి గారు, మార్క్స్ కేర్ శ్రీ కుందూరు కరుణాకర్ రెడ్డి గారు, బీజేవైఎం నాయకులు శ్రీ అనిల్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడికి అండగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఓ వృద్ధ వికలాంగుడు తన ఇబ్బందులను వివరించేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చాడు.ఈ సందర్భంగా మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ని కలసి సహాయం కోరాడు.వికలాంగుడి పరిస్థితి తెలుసుకున్న సబితా ఇంద్రారెడ్డి వెంటనే స్పందించి, వారం రోజుల్లో బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనం అందజేస్తాను అని హామీ ఇచ్చారు.అలాగే మీకు,మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,మాజీ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# రామారెడ్డి మండల నూతన ఎస్. హెచ్. ఓ. గా. రాజశేఖర్ బాధ్యతలు.

రామారెడ్డి. ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండల. నూతన ఎస్. హెచ్. ఓ గా. భిర్కూర్ మండల పోలీస్ స్టేషన్ లో పని చేసిన రాజశేఖర్. బదిలీ పై రామారెడ్డి. పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఇక్కడ పని చేసిన. ఎస్. హెచ్ ఓ. గా పని చేసిన. లావణ్య. గ్రూప్ 1.ఆఫీస్ ర్ గా. ఎంపిక కావడం తో. ఆమె ఇక్కడ నుండి. రిలివు అయ్యర్

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో రామగిరి,జూలపల్లి,ధర్మారం, మండలాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనులకు ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాత వచ్చే మార్పును ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం అభివృద్ధి పనులు ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తయ్యేలా చూడాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించి ఎంబి రికార్డింగ్స్ నమోదు చేసి వెల్లుల్లి సమర్పించాలని అన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో మంజూరైన వివిధ రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, ఈ.ఈ. పి. ఆర్.గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు






# ఉపాధ్యాయులకు నిర్వహించిన

## శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం థింక్-పేర్- షేర్ విధానం పై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయులకు థింక్-పేర్- షేర్ విధానం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలో మౌనంగా ఉండేవాళ్ళు, ఇన్ యాక్టివ్ గా ఉండే విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేస్తూ మంచి బోధన అందించేందుకు థింక్ పేర్ షేర్ విధానం అమలకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.థింక్-పేర్- షేర్ విధానం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడానికి ముందు ఉపాధ్యాయులు దీనిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వారికి ఉన్న ప్రతి అనుమానాలను శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. థింక్-పేర్- షేర్ విధానం వల్ల మౌనంగా ఇన్ ఆక్టివ్ గా ఉండే విద్యార్థులు ఎక్కువ మాట్లాడే వాళు ్ళ అందరికీ సమానంగా మాట్లాడే అవకాశం కలిగిస్తుందని అన్నారు. బోధనలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు క్రమంగా మెరుగవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విషమించిన విశ్రాంత ఉపాధ్యాయుడి ఆరోగ్యం



రిటైర్మెంట్ అయినా అందని బెనిఫిట్స్ గండీడ్ అక్టోబర్ 14 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ గండీడ్ మండలంఉపాధ్యాయుడు కావాలన్న బలమైన కోరికతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించి 25 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయుడికి ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించటం లేదు. గండీడ్ మండలం కొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుడుముల కొండయ్య అదే మండలంలోని రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ గత సంవత్సరం సెప్టెంబర్ మాసంలో రిటైర్మెంట్ కావటం జరిగింది.ఇప్పటికి 13 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా అందలేదు.కొండయ్య ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో బాధపడుతూ హాస్పిటల్ కి వెళ్లగా %జునూ% కూడా వర్తించలేదు. ఒక సంవత్సరం నుంచి అప్పులు చేసి హాస్పిటల్ ఖర్చు పెడ్తున్నాడు .కానీ గత వారం నుంచి కొండయ్య పరిస్థితి విషమించింది ఆక్సిజన్ సపోర్ట్ తో ప్రస్తుతం దీన స్థితిలో ఉండటంచేత కుటుంబ సభ్యులు ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళనగా ఉన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొండయ్య కి రావాల్సిన డబ్బులు వెంటనే విడుదల చేయాలనీ కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# పబ్లిక్ టాయిలెట్స్ సమస్య త్వరలో తీరనుంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్:14మ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం కోసం



పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వ'ర్లు దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే నిర్మాణానికి సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బూర్గంపాడు అధ్యక్షుడు మండల అధ్యక్షులు అధ్యక్షుడు కృష్ణారెడ్డి , ఐ ఎన్ టి యు సి,యూత్ జిల్లా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి , చంటి తిరుపతి , కాటం వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# మద్యంటెండార్లకు.193దరఖాస్తులు



ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్ఈ రోజు వరకు అనగా (14.10.2025), మద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 2025-2027 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం (193) దరఖాస్తులు రావడం జరిగింది.కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 54దరఖాస్తులు వచ్చాయి.దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 32దరఖాస్తులు వచ్చాయి.ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 25దరఖాస్తులు వచ్చాయి.బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 44దరఖాస్తులు వచ్చాయి.బీచుకుందా స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 38దరఖాస్తులు వచ్చాయి.ఈ రోజు వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 193దరఖాస్తులు వచ్చాయి.హనుమంత రావు జిల్లా ఎక్సైజ్ సూపరింటేడెంట్, కామారెడ్డి



# కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి:వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శివ నగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాది ముబారక్,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 23వ డివిజన్ లబ్ధిదారులకి చెక్కులను పంపిణీ చేసిన చిప్ప వెంకటేశ్వర్లు నేత,23వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,దామెర రాజ్ కమల్ 23 వ డివిజన్ అధ్యక్షులు,కొక్కుల సతీష్, %శ్రీ%గొండా శ్రీనివాస్,ఎండీ.అంజాద్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యులు వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం లేదా విద్యార్థులను బయటకు పంపడం వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల నుంచి విద్యార్థులను బయటికి పంపడానికి వీలు లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, బకాయిల కోసం విద్యార్థులను అవమానించినట్లు ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. తరగతి గదిలో నుంచి పిల్లలను బయటకు పంపిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ జాబితాను కలెక్టర్ల సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, అక్కడ ఉన్న వసతులను సైతం పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులను దృష్టిలో ఉంచుకొని పిల్లలను ఇబ్బంది పెట్టకూడదు అనే కండిషన్ ఉంటుందని అన్నారు. పిల్లలను బయటకు పంపడం రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కును నివారించడమేనని దీనిని తీవ్రంగా పరిగణించాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ పిల్లలను అవసరమైతే మరో బెస్ట్ అవైలబుల్ స్కూలుకు వెంటనే ట్రాన్స్ ఫర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దసరా తర్వాత పిల్లల అటెండెన్స్ గమనించాలని , పాఠశాలలు చేస్తున్న ఇబ్బందుల కారణంగా పిల్లలు వెళ్లడం లేదని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల పిల్లలు ధర్నా చేసే పరిస్థితి ఉందని, దీనిని కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వెంటనే నివారించాలని, సంబంధిత పాఠశాల యాజమాన్యులతో చర్చించి పిల్లలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ ఇసుక పై కట్టుదిట్టమైన చర్యలు టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, జిల్లా ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక మాఫియా కొనసాగుతుందని, అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవ కథనాలలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగంసమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అసంబద్ధమైన, అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు

# స్థానిక సమరంలో కొత్త చరిత్ర సృష్టిస్తాం::గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరవేస్తాం. “బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,,బొంగోని సురేష్ గౌడ్”

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:14:: మద్దూరు న్యూస్::స్థానిక సమరంలో కొత్త చరిత్రను సృష్టిస్తామని, మండలాలలో ప్రతి పల్లె పల్లెలో, గల్లి గల్లీలో బిజెపి జెండా ఎగరడం తథ్యం అని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో స్థానిక ఫంక్షన్ హాల్లో, భారతీయ జనతా పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎన్నికల ఇన్చార్జ్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్,బొంగోని సురేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సరే బిజెపి పార్టీ స్థానిక సమరానికి సంసిద్ధంగా ఉందని, మండలంలోని ప్రతి పల్లె పల్లెన భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని, పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ప్రతి ఇంటింటికి వెళ్లి బిజెపి గురించి వివరించి చెప్పాలని, భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల కోసం ప్రత్యేకంగా ప్రతిష్టించినటువంటి పథకాలను అందరికీ వివరించాలని కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా ప్రతి బూత్ స్థాయి నుంచి బూత్ కమిటీలను పటిష్టం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కూరేళ్ల రాజు గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు రాపాక బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బియ్య రమేష్, బొంగుని బాలు, కూరెళ్ళ కిరణ్, షోగాల మనోజ్, గుండెగోని రాజు, చింతల రాజు, కొండల్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, శ్రీకాంత్, పత్తి ప్రవీణ్, మరియు గాగిల్లాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేక మాధవి గోపాల్, మేక సుదర్మ, పైస బాలకృష్ణ, సందీప్, బొంగోని రవి గౌడ్, కనకయ్య, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా శిషు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్ మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే ను పాల్వంచ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా బాలిక పేరు మీద వచ్చిన ముఖ్య అతిథులు ఒక్కొక్క మొక్కను నాటడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ టి నాగరాణి మేడం గారు మాట్లాడుతూ బాలికలకు ఉన్న హక్కులు చట్టాలను గురించి వివరించడం జరిగినది అదె విదంగా న్యాయ పరమ గ ఉన్న ఏయ అనుమానలు వారు తిరుస్తాం అని చెప్పడము జరిగినది . ట్రైని డిప్యూటీ కలెక్టర్ రవితేజ గారు మాట్లాడుతూ బాల బాలిక ల మధ్య జెండర్ ఈక్వాలిటీ సంబందించి అవగాహన ఎవ్వలి అని ఆడ పిల్లలను అన్ని రంగాలలో సమాన అవకాశాలు ఉండాలి అన్నారు. జిల్లా మహిళా సంక్షేమ అదికరి మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువు తో పాటు భయం లేకుండా ఉన్నత శికరాలు అదిరోహించాలీ అని కల్పన చావ్లా, సునీత విలియమ్స్ లాంటి ఎంతో మంది ల అంతరిక్ష ప్రయాణం వరకు సాగాలి అని అన్నారు ఈ కార్యక్రము లో బాగంగా జిల్లా మహిల సాదికరత కేంద్రము వారు బేటీ బచావో బేటీ పడవో పథకము లో బాగంగా విధ్యార్థులకు స్యానిటరి ప్యాడ్ లు ముక్య అతిత్తుల చేతుల మీదు గా అందించారు ఈ సందర్భంగా ఋతు స్రావం సంబండిచిన అంశాలు విధ్యార్థులకు సూచించారు అనంతరము ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే ను పురస్కరించుకొని నిర్వహించిన గేమ్స్ లో విజేతలకు బహుమతులు అందించి , బృన హత్యలకు వ్యతిరేకం అనే పోస్టర్ ఆవిష్కరణ జరిగినది ఎంపీడీవో ఎంఈఓ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అతిధులు గా దోమకొండ సి డి పి ఓ రోచిశ్మ గారు పాల్వంచ ఎమ్ ర్ ఓ హిమ బిందు గారు , యం పి డి ఓ శ్రీనివాస్ గారు మండల ప్రత్యేక అదికరి శ్రీపతి గారు మరియు జిల్లా మహిళా సాదికరత కేంద్రం సిబ్బంది సఖి బాల రక్ష బావన్ సిబ్బంది జిల్లా న్యాయ సేవ సమితి సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు మొదలగు వారు పాల్గొన్నారు .

జిల్లా సంక్షేమ అదికారి.
మహిళాలు పిల్లలు వికలాంగులు మరియు
వయోవృద్దులు శాఖ





# వారం రోజులలోగా భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్ మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మహమ్మద్ నగర్, బిచ్కుంద, గాంధారి, లింగంపేట మండలాల తహసిల్దార్లతో సమావేశం నిర్వహించి భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదుర్కొంటున్న ప్రజల భూ సమస్యను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించి సంబంధిత రైతులకు న్యాయం చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉన్నదని అన్నారు. వెంటనే ప్రత్యేక డ్రైవర్ నిర్వహించి మీ మండలాల్లో ఉన్న భూభారతి దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లోగా పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారం త్వరగా జరిగేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ మరియు సంబంధిత ఆర్డీవోలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ సూపరెంటిండెంట్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# గుండెను హత్తుకునే సాంగ్ ఆడియో ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తంగెళ్ళపల్లి శంకరాచారి కవిగా, రచయితగా చర్ల మండలంలో ఎంతో గుర్తింపు పొందిన వ్యక్తిగా ప్రశంసలు అందుకున్నారు.ఆయన ఎంతో విలువైన పవిత్ర మైన ప్రేమ పాటను వ్రాయటం జరిగింది. బావ మరదలు,భార్య భర్త మధ్యలో పవిత్ర మైన అనుబంధాన్ని లిరిక్స్ రూపంలో వర్ణించి తన సృజనాత్మకతతో రాగాన్ని మరియు గానాన్ని చక్కగా రూపొందిచడం జరిగింది.గుండెను హత్తుకునే పాటను ( టిఎస్సీ ఛానల్)యుట్యూబ్ ఛానల్ లో నగార సాంస్కృతిక సేవ సంస్థ అధ్వర్యంలో చర్ల మండల ప్రముఖ కళాకారులు సి. ఎల్.నారాయణ (చిన్న),ఆడెపు ముత్యాలురావు,లక్ష్మణ్ కుమార్ చర్ల,బి. వెంకటేశ్వర్లు,కె.శ్రావణ్ చేతులమీద ఆడియో ఆవిష్కరణ జరిగింది.పాట రచయిత శంకరాచారి మాట్లాడుతూ ఈ సాంగ్ చాలా బాగా వచ్చింది అని సినిమా స్థాయికి వెళ్లే అవకాశం ఉంది అని ఆయన వ్యక్తపరిచారు.ఈ లాంటి మంచి మంచి పాటలు ఇక ముందు కూడా వస్తాయి. అని నా పాటలను ఆదరించాలి.అని ఆయన తెలిపారు.



# కల్యాణ లక్ష్మి,షాది ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శివ నగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి,షాది ముబారక్,సిఎం రిలీఫ్ ఫండ్ ఈ కార్యక్రమంలో 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మరియు మహిళా నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్యాయం ప్రకారం మీ సీఎం పదవి సంవత్సరం బట్టికి లేదా వివేక్ ఇవ్వాలి




మాల మహానాడు రాక్స్ జాతీయ అధ్యక్షులు డా,,ఆర్ ఎస్ రత్నాకర్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మోడీ, బీజేపీ,కాంగ్రెస్ టిడిపి,ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్తంగా జరుగుతున్నది చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అని మాల మహానాడు మరియు రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డా. ఆర్.ఎస్. రత్నాకర్ తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సి వర్గీకరణను సమన్యాయం కోసం చేశామని చెప్పుకోవడం తనకి తగదని అన్నారు.నిజంగా దళితులకు సమన్యాయం చేయాలని మీకు ఉంటే మీ ముఖ్యమంత్రి పదవిని ఒక్క సంవత్సరం మా బట్టి విక్రమార్క కి,ఒక్క సంవత్సరం మా వివేక్ కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎస్సీ వర్గీకరణ కోసం ఒక్క మాట కూడా మాట్లాడకపోగా, కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి మూడు శుక్రవారాలు కూడా గడవకముందే ఈ వర్గీకరణ విషయంలో అంత తొందరగా నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యానికి, దళిత సమానత్వానికి నష్టం కలిగించే చర్య అని ఆయన విమర్శించారు. “ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ పాటించారా? ఎంపిరికల్ డేటా మీ దగ్గర ఉందా? మీరు కాంగ్రెస్ ముఖ్యమంత్రా? లేక బీజేపీ ముఖ్యమంత్రా?” అని డా,,ఆర్ ఎస్ రత్నాకర్ ప్రశ్నించారు. ఈ ఎస్సీ వర్గీకరణ మొదటగా పంజాబ్, హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ప్రారంభించింది. ఆ బీజాన్ని దేశవ్యాప్తంగా పండించినది మోడీ ప్రభుత్వం. వాస్తవానికి ఈ వర్గీకరణ వల్ల వందలో నలుగురికి మాత్రమే ప్రయోజనం కలుగుతోంది. దేశంలోని 1108 ఎస్సీ కులాలకు ఈ నలుగురి లాభాలు ఎలా పంచుతారు మోడీ జి ? అని ఆయన ప్రశ్నించారు.అలాగే తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు నాలుగు సీట్ల ప్రయోజనాలు ఎలా పంచుతారు చంద్రబాబు, రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. “ఇది దళితుల ఐక్యతను పగలగొట్టే కుట్ర కాదా?” అని ఆయన వ్యాఖ్యానించారు.మాల వర్గం పట్ల ఈర్ష్య, ద్వేషం ప్రదర్శిస్తూ రేవంత్ రెడ్డి మాలల అన్యాయంపై నోరు మెదపకపోవడం దురదృష్టకరం అన్నారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందిన కొంతమంది మాల ఉద్యోగులు, నాయకులు కూడా జాతి పట్ల కాకుండా పార్టీల పట్ల విశ్వాసంగా ఉండటం వలన ఈరోజు మాల వర్గం తెలుగు రాష్ట్రాల్లో తన ఉనికినే కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.“ఇకనైనా కళ్ళు తెరచి, మాల ఐక్యత కోసం, మన హక్కుల కోసం శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలి అని. ప్రజలే నిర్ణయం తీసుకుంటే ఏ చట్టమైనా వెనక్కి తీసుకోవాల్సిందే కాబట్టి న్యాయమైన మన పోరాటంలో మాలలందరు ముందుకు రావాలని డా,,రత్నాకర్ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బల్లెం లక్ష్మణ్, కామన్ ప్రభాకర్ రావు, మిరియాల బాలశౌరి, బొజ్జ శరత్, శ్రీనివాస్ రావు,పురుషోత్తం, రాజు, కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, కామా ప్రభాకర్, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.




## తాసిల్దారుమనిధర్పుట్టినరోజు వేడుకలుఘనంగానిర్వహించారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుకన్యూస్అక్టోబర్/14నిర్వహించిన సేవాలాల్ అశ్వాపురం మండల ప్రజానీకానికి సమాజానికి తెలియజేయునది ఏమనగా! ఈ సేవాలాల్ సేన అశ్వాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ మనిధర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. బంజారా సమాజం తరపున శుభాకాంక్షలు అందుకొని నిండు నూరేళ్లు భగవంతుడు సంత్ సేవాలాల్ మహారాజ్ మీకు ఆయురారోగ్యాలు కల్పిస్తారని, భగవంతుడి సన్నిధానానికి, అనగా “మినీ సేవా ఘడ్ “ సందర్శించాలని, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కోరడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి సేవాలాల్ సేన మండల ప్రధాన కార్యదర్శి సీనియర్ ఉపాధ్యాయులు గుగులోత్ వీరస్వామి నాయక్ , కళ్యాణపురం సేవాలాల్ సేన కమిటీ సభ్యులు భూక్య భద్రం నాయక్ తదితరులు పాల్గొనడం జరిగినది. సేవాలాల్ సేన అశ్వాపురం మండల అధ్యక్షులు డాక్టర్ భూక్యా నరసింహ నాయక్



## టెక్స్ టైల్ పార్కును సందర్శించిన అధికారులు

దండు మల్కాపురంలోనే టెక్స్ టైల్ పార్కును సందర్శించిన చేనేత జౌళి శాఖ జెడి ఎన్ వి రావు చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని టెక్స్ టైల్ పార్కును చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్వి రావు మంగళవారం సందర్శించారు. ఈ పార్కులో ఉత్పత్తి చేసిన వస్తువులను అమ్మకానికి ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలను ఆయన పరిశీలించారు. ప్రఖ్యాత చిత్రకారిణి రిజిమ కళాఖండాలను తిలకించి ప్రశంసించారు. కళాకారుడు శ్రవణ్ వెదురుతో తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ప్రాచీన బాతిక్, బ్లాక్, స్క్రీన్, టై అండ్ డై పద్ధతులను నవీకరించి ప్రముఖ అష్ట కళాకారుడు కే. కృష్ణమూర్తి తయారుచేసిన వస్త్రాలను పరిశీలించి అభినందించారు. ఈ పార్కులోని మరమగాలపై దేవాలయాలకు సరఫరా చేయడానికి కండువాలను %స్త్రంఎశీ% ద్వారా తయారు చేయిస్తున్నట్టు తెలిపారు. మరమగాలపై నేస్తున్న కండువాలను పరిశీలించారు. టెక్స్టైల్ పార్కులో సౌకర్యాలు కల్పించాలని, నిర్వహణ బాధ్యతలను టీజీ ఐఐసీకి అప్పగించాలని ఐలా సర్వీస్ కమిటీ అధ్యక్షుడు ఎం కే డి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐ ఐ హెచ్ టి సహాయ ప్రిన్సిపల్ కుమార్, సలహాదారు కోప్రసాచారి, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు, అభివృద్ధి అధికారి బాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తొండల గోపవరం లో ఓట్ చోరీ పై సంతకాల సేకరణ

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల తొండల గోపవరం గ్రామపంచాయతీలో రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం మరియు ఎలక్షన్ కమిషన్ల ఆధ్వర్యంలో ఓట్ల చోరీ జరుగుతున్న అంశం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఏఐసిసి మరియు పిసిసి ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు ఈరోజు గ్రామాలలో ప్రజల నుండి సంతకాల సేకరన జరిగింది రానున్న ఎన్నికల్లో కూడా దొంగ ఓట్లను చేర్చి గెలుపు కోసం బిజెపి ప్రయత్నిస్తుందని ప్రజలు జాగ్రత్తగా గమనించి తమ ఓట్లు ఉన్నాయో లేవో చూసుకొని అపరిచితులు సంబంధం లేని వ్యక్తులు నమోదు చేయించుకునే ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సూచించారు. అలాగే రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఊసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు నరెడ్ల వెంకటరెడ్డి షేక్ ఖాన్నం సాహెబ్ షేక్ బికార్ సాహెబ్ వీర్ల వెంకయ్య బోబ్బిళ రాంబాబు షేక్ జాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి






– రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు లు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా పార్టీ అధ్యక్షులు నియామకం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ అభిప్రాయాలను అబ్జర్వర్లకు స్వేచ్ఛగా తెలపవచ్చని కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం చర్ల మండలంలో నూతన మండలకమిటీ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 చర్ల మండలంలో నూతన మండల కమిటీ ఏర్పడిన సందర్భంగా మండల అధ్యక్షులు తోటపల్లి రమణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది,ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి పదంలో నడిపించడానికి అందరి అభిప్రాయాలు తీసుకొని అనేక అంశాలపై చర్చించుకోవడం జరిగినది, మరియు మండలంలో ఉన్నటువంటి అన్ని షాపులకు నూతన రేట్ల పట్టిక అందజేయడం జరిగినది,ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తోటపల్లి మాధవరావు కి ఘనంగా సన్మానం చేయడం జరిగినది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల వెంకటేశ్వర్ రావు.మండల నాయకులు కోంద్రుహరీష్.అంబి కుమారి.గోరింట్ల శ్రీనివాసరావు.అయినవిల్లి శ్రీనివాసరావు. చక్రవర్తి.ముక్కాల ఫిలిప్స్.తోటపల్లి ఆది. తోటపల్లి సాయి.కొయ్యల గౌరయ్య. తదితరులు పాల్గొన్నారు.



## దళిత సంఘాలకు అంబేద్కర్ భవనం మంజూరు చేయండి

మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్. కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డిని దళిత సంఘాల నాయకులు,దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ భవనం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో దళిత సంఘాలకు అంబేద్కర్ భవనంతో పాటు మూడు ఎకరాల స్థలం కావాలని కోరడం జరిగింది,దీనికి పరిగిఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తప్పకుండా భవనం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బొలసని భీమ్ రెడ్డి, మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు,పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, మండలంలోని వివిధ గ్రామాల దళిత సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## షాట్‌గన్ షూటింగ్ సౌత్ జోన్ ఛాంపియన్ షిప్ 2025 లో హైదరాబాద్, తెలంగాణకు చెందిన గోల్డ్, కాంస్యం మెడల్స్ తో మెరిసిన తారలు తుమ్మలపల్లి అగస్త్య రెడ్డి, వెన్న నవీన్ కుమార్

గండీడ్ అక్టోబర్ 14 (ప్రజా గొంతుక న్యూస్)16వ సౌత్ జోన్ షాట్‌గన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం నుండి హైదరాబాద్‌కు చెందిన షూటర్లు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి పతకాలు సాధించారు. తేదీ అక్టోబర్ 11 నుండి 14 వరకు తమిళనాడులోని చెన్నై రైఫిల్ క్లబ్‌లో జరిగిన 16వ సౌత్ జోన్ షాట్‌గన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ 2025 లో శ్రీ తుమ్మలపల్లి అగస్త్య రెడ్డి బంగారు పతకాన్ని, వెన్న నవీన్ కుమార్ స్కీట్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. వీరిరువురు హైదరాబాద్ లో ఈ చేతన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శిక్షణ పొందినారు.కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు పుదుచ్చేరి నుండి షూటర్లు ఈ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొన్నారు.అవార్డును తమిళనాడు పోలీస్ కమిషనర్ టి శంకర్ ఐపిఎస్ గారు, డివిఎస్ రావు (తమిళనాడు రైఫిల్ అసోసియేషన్ అధ్యక్షుడు),రాజ రాజ్‌గోపాల్ తోడైమాన్ (తమిళనాడు రైఫిల్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్),శ్రీ రవి (తమిళనాడు రైఫిల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్),రాజశేఖర్ పాండియన్ (తమిళనాడు రైఫిల్ అసోసియేషన్ కార్యదర్శి) ప్రదానం చేశారు.చెన్నై రైఫిల్ క్లబ్‌లో ఈ కార్యక్రమం తేదీ 11.10.2025 నుండి 14.10.2025 వివిధ విభాగాలలో ఛాంపియన్ షిప్ 2025 పోటీలు జరిగాయి.

## ఇస్రోజీవాడి లో పోలీస్ కళాబృందం అవగాహన సదస్సు



కామారెడ్డి ప్రజా గొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి లో రోడ్డు ప్రమాదాలు మూఢనమ్మకాలు సేమాలు మోసాలు యువత పేడదారి సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం కామారెడ్డి జిల్లా సూపర్డెంట్ పోలీస్ ఎం రాజచంద్ర ఐపీఎస్ గారి ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ భువనేశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 షి టీం నెంబర్ 871 26 8609400 కాల్ చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవ్ మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పేడదారి పట్టదని మానవ అక్రమ రవాణా అవగాహన కల్పించారు మహిళలు చిన్నపిల్లలపై జరుగు అచ్చ నేరాలు బాల్యవివాహాలు మరియు చిన్నపిల్లలపై జరిగే లైంగిక నేరాల పట్ల యువకులు తల్లిదండ్రుల పట్ల మాట వినాలని వారిని గౌరవించాలని సెల్ఫోన్ యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి శేషారావు టిసిఎస్ ప్రభాకర్ సాయిలు పాటల మాటల ద్వారా అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో దేవునిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఏ భువనేశ్వర్ రావు గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు గ్రామ పెద్దలు కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేష్ ప్రశాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు

## దొంతి కాంతమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్: ( ప్రజా గొంతుక న్యూస్) నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా హనుమకొండ పట్టణంలోని దొంతి మాధవ రెడ్డి నివాసానికి వెళ్లి దొంతికాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



## బిజెపి మండల్ ఉపాధ్యక్షునిగా.. అమీర్పేట యాదగిరి ముదిరాజ్

పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన చెందిన అమీర్పేట యాదగిరి ముదిరాజ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన అమీర్పేట యాదగిరి ముదిరాజ్.. బిజెపి మండల కమిటీలలో.. ఏకగ్రీవంగా మహేశ్వరం మండల వైస్ ప్రెసిడెంట్గా నియమించడం జరిగింది.. యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ బాధ్యతలు అప్ప చెప్పినందుకు గాను తప్పకుండా సేవ చేసుకునే అవకాశం ఇచ్చిన కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో.. బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని తెలియజేస్తూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో.. బిజెపి పార్టీ నుండే అధిక సంఖ్యలో అభ్యర్థులు గెలిచి.. ముందుకు వెళు తుందని.. తెలియజేస్తూ.. నాతో ఉన్న కార్యకర్తలను అభిమానులను బిజెపి నాయకులను.. ప్రతి ఒక్కరిని కలుపుకొని.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క బాధ్యతను అప్పజెప్పినందుకు మండల సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన యాదగిరి ముదిరాజ్



## ధాన్యం అమ్మకాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్: ధాన్యం అమ్మకాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ కోరారు.మంగళవారం మండలం లోని పెంబర్తి గ్రామంలో పీఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు.అలాగే ప్రతి రైతు తమ వడ్లను ఆరబెట్టుకొని సెంటర్ కి తీసుకురావాలని,ధాన్యంలో తగు నాణ్యతా ప్రమాణాలు పాటించి ఏ గ్రేడ్ వడ్లకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ.2389, సాధారణ రకం వడ్లుకు రూ 2369 రూపాయలకు విక్రయించుకోవాలని అన్నారు.అదేవిధంగా రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించ వద్దు ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లోనే వడ్లను విక్రయించాలన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ప్యాక్స్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు.పీఏసిఎస్ సెంటర్ వద్ద రైతుల అవసరార్థం సీనియర్ నాయకులు డా.సి.హెచ్ రాజమౌళి తన వంతు సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.అందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు.ధాన్యం తేమ శాతం 17 లోపు వచ్చేలా ఆరబోసి,వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జిల్లా నాయకులు డా.రాజమౌళి,గోదల వంశీధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి,అంబాల శంకర్ గౌడ్,గొలుసుల దుర్గాచలం,సంకటి రామ్ చంద్రం,సంకటి యాదగిరి,మార్కెట్ డైరెక్టర్ శీలం కొండల్ రెడ్డి,ఎంబరి హన్మంత రావు,బండ ప్రభాకర్,బస్వరాజు మల్లేష్,అంబాల రఘునాథ్,పార్టీ యూత్ అధ్యక్షుడు భాను,ప్యాక్ డైరెక్టర్స్ భంగిమఠం నాగభూషణం,సంకటి సుశీల,డిసిఓ కోదండరాం,సీఈఓ రామ్మోహన్,ఎఇఓ రిషిత,హమలీలు రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అంతరాయానికి ప్రజలు సహకరించగలరు.....హాలియాప ఈ.ధనరాజ్



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:14బుధ వారం నాడు 132/33కే వి హాలియా సబ్టేషన్స్ నందు బస్ మెంటనన్స్ జరుగుతునదున 33/11 కే వి హాలియా మరియు యాచారం సబ్ స్టేషన్ల పరిదిలోని అన్ని గ్రామాలకు 15.10.2025 ఉదయం 08:00గంటల నుండి 10:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండును. కావున గృహ, వాణిజ్య, అగ్రికల్చర్ మరియు ఇండస్ట్రియల్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించగలరని మనవి.

## అక్రమ ఇసుక రవాణా::ట్రాక్టర్లను సీజ్ చేసిన ఎస్.ఐ షేక్ మహబూబ్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:14:: మద్దూరు(దూల్మిట్ట) న్యూస్:: అర్జున్ పట్ల గ్రామ శివారులో ఉన్నటువంటి బ్రిడ్జి క్రింద మోయతుమ్మద వాగులో కొంతమంది వ్యక్తులు మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, సిద్దిపేట జిల్లా, మద్దూరు పోలీస్ స్టేషన్ బ్లూ కోర్టు సిబ్బంది విధులు నిర్వహిస్తున్న క్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు, సంఘటన స్థలానికి చేరుకోగా, అక్కడ ఇద్దరు వ్యక్తులు అర్జున్ పట్ల గ్రామానికి చెందినవారుగా కొలుపుల పరుశరాములు మరియు బరుగు రాజశేఖర్ లు, రెండు ట్రాక్టర్లలో ఇసుక నింపుతున్న క్రమన, వారిని విచారిస్తూ అనుమతి పత్రాలు అడగగా వారి దగ్గర ఎటువంటి పత్రాలు లేకపోవడంతో, ఇసుక నింపినటువంటి ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి, వారిపై కేసు నమోదు చేసినట్లు మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్ తెలియజేశారు.

## నేల పాలు త్రాగునీరు.



శివ్వంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 14 :మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట రామాలయం వద్ద ఉన్న మంచినీటి ట్యాంకు నుండి నీరు రోడ్డుపైకి చేరి వృథా అవుతోంది. ట్యాంకు నిండగానే నీరు బయటకు పొంగిపడి, ఆ ప్రాంతం బురదమయంగా మారి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది.గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృథా అవుతున్న నీటిని కోనేరులోకి లేదా డ్రైనేజీలోకి మళ్లించేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## వెంకటాపురంలో ఇసుక లారీ ఢీకొని దున్నపోతు మృతి

వెంకటాపురం, అక్టోబర్ (14) ప్రజా గొంతుకన్యూస్ రిపోర్టార్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం - చర్ల ప్రధాన రహదారిపై ఉప్పేడు గొల్లగూడెం గ్రామ సమీపంలో సోమవారం రాత్రి ఇసుక లారీ బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొస్తున్న లారీ ప్రధాన రహదారిపై వెళ్తున్న దున్నపోతును ఢీకొనడం తో అది అక్కడికక్కడే మృతి చెందింది. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీ రాకను గమనించిన గ్రామస్థులు ఆహాకారాలు చేస్తూ రోడ్డుదిగినట్లు తెలిపారు. అయితే లారీ డ్రైవర్ వేగం తగ్గించక పోవడంతో దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన సోమవారం రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో జరిగినట్లు స్థానికులు తెలిపారు. దున్నపోతు విలువ సుమారు రూ.30 వేల వరకు ఉంటుందని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రమాదం అనంతరం లారీ అక్కడి నుండి పారిపోయిందని సాక్షులు తెలిపారు. ఈ ఘటనపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అక్రమ ఇసుక రవాణాపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## సుందర శోభిత వనంగా కైదమ్మ కుంట చెరువు : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 14 (ప్రజాగొంతుక) : హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనం లో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను మంగళవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారుతుందని, వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని అన్నారు. కైదమ్మ కుంట చెరువుకు దశ దిశ మారిందని, ఎన్నో ఏండ్ల సమస్య తీరుతుందని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, అక్తర్, సుదేశ్ సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య, రాము మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం15అక్టోబర్2025

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో వడ్లకు బోనస్ ఎక్కడ....

## వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకున్న నాధుడే లేడు

## వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి





ప్రజా గొంతుక ప్రతినిధి / గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వడ్లకు ఒక క్వింటాల్ కూడా బోనస్ ఇవ్వలేకపోయినా మాజీ రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి కి బోనస్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాసాపేట రవీందర్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చెరువులు నింపడం లేదు ,వడ్లకు బోనస్ రావడం లేదు అని మీడియాతో మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా సన్న వడ్లకు బోనస్ ఇచ్చి రైతన్నల కాంగ్రెస్ ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తపస్పల్లి డ్యాం నిర్మించిన తర్వాత జీవో కు విరుద్ధంగా సిద్దిపేట ఏరియా కు మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నీళ్లను తరలించడం జరిగిందని ఈనాడు గుడి చెరువు తో పాటు మండలంలో ఉన్న చెరువులు నిండకపోవడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యే నే ప్రధాన కారణం అని అన్నారు. వడగండ్ల వర్షానికి బచ్చన్నపేట మండలంలో వందలాది మంది రైతులు నష్టపోతే అప్పటి రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక్క రైతును పరామర్శించలేదు ఒక్కరికి నష్టపరిహారం చెల్లించలేదు అలాంటి మీరు ఈ ప్రాంత ప్రజలపై ప్రేమ ఉన్నట్లుగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడి నీళ్లు తరలి వెళ్లకుండా పోరాటం చేయాలని కోరారు. అప్పటివరకు గ్రామాలలో ఓట్లు అడిగే నైతిక హక్కు ఎమ్మెల్యేకు లేదని తెలియజేశారు.ఈ సందర్భంగా గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, గుర్రపు బాలరాజు, సుభాష్, వద్ది ఎల్లయ్య, మల్లయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాలలో మార్పులు చేయాలి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) మద్యం అమ్మకాలలో మార్పులు చేర్పులు చేయాలని ప్రజల ప్రాణాలు కాపాడవలసిన భాద్యత ప్రభుత్వం మీద వున్నదని తక్షణమే కొత్త విధానం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.మద్యం అమ్మే సమయాన్ని మార్చి కేవలం సాయంకాలం మాత్రమే అమ్మేటట్లు ప్రభుత్వం ఆలోచన చేయాలని అదేవిదంగా వైన్స్ షాప్ లు ఊరికి దూరంగా ఉండాలని,వైన్స్ షాప్ ప్రక్కననే సిట్టింగ్ నడపకూడదని,వైన్స్ షాప్ లు మెయిన్ రోడ్ ప్రక్కన ఉండకుండా చూడాలని ,వైన్స్ షాప్ లు మెయిన్ రోడ్డు ప్రక్కన ఉండడం వల్ల మహిళలు విద్యార్థినీలు,కాలేజీకి వెళ్లే అమ్మాయిలు చాలా ఇబ్బందినిఎదుర్కొంటున్నారు.తాగిన మైకంలో ఏమి చేస్తారో అని భయం భయం తో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్ళవలసి వస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బెల్ట్ షాప్ లను నియంత్రించాలని వాటి వల్ల సంసారాలు కుప్పకూలి పోతున్నాయని,చిన్న చిన్న వయసువారు తాగుడుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు బాధపడుతున్నారు.ప్రభుత్వం తక్షణమే ప్రజల ప్రాణాలను కాపాడవలసిన భాద్యత ప్రభుత్వం మీద వున్నదని మద్యం అమ్మే విధానంలో,మద్యం అమ్మకాలలో మార్పు తీసుకురావలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ విధానం రాష్ట్రం మొత్తం అమలు చేసి ప్రజల పక్షాన ప్రభుత్వం నిలబడాలని ప్రజలు కోరుతున్నారు.ఇంకా కొంతమంది పూర్తిగా మధ్య నిషేధం విధించాలని అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.మద్యపాన నిషేధం వల్ల రాష్ట్రము శుభిక్షంగా ఉంటుందని మద్యపాన నిషేధం విధించాలని మహిళలు డిమాండ్ చేశారు.

## ఐకెపి సెంటర్ నిర్వాహకుల అరెస్టు



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్14) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలో ఇటీవల రబీ పంటజ్ సీజన్ లో అక్రమాలు చేసిన విషయంలో క్రైమ్ నెంబర్ 196/2025లోని నేరస్తులను అరెస్టు చేసినట్లు పరకాల ఏసీపి సతీష్ బాబు , శాయంపేట సీఐ రంజిత్ రావు తెలిపారు వివరాల్లోకి వెళితే కాట్రపల్లి గ్రామంలో రవి సీజన్ లో మే నెలలో ఐకెపి సెంటర్ నిర్వహిస్తున్న ఇంచార్జ్ అల్లే అనిత ఇటీవల 1.86 కోటి 86 లక్షలు అక్రమాలు జరిగిన విషయములో శనివారం కేసు నమోదు అవ్వగా వారు పరారీలో ఉండగా మంగళవారం ఐకెపి సెంటర్ ఇన్చార్జి మల్లె అనిత , డాటా ఎంట్రీ ఆపరేటర్ వాంకుడు చరణ్ లను పట్టుకొని అరెస్ట్ చేసి వారి వద్ద 20వేల నగదు సెల్ ఫోన్ మరియు లాప్టాప్, టోకెన్స్ బుక్ లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సిఐ రంజితరావు తెలిపారు.

## ఓదెల రైల్వే స్టేషన్ అభివృద్ధి, ప్రైవేటీకరణ రద్దు చేయాలని ప్రజల విజ్ఞప్తి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే (ఎస్.సి.ఆర్) పరిధిలో కొనసాగిస్తూ, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని మంగళవారం తాటికొండ వెంకటేశ్వర్లు, తాటికొండ కృష్ణమాచారి, పిల్లి సతీష్ లు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓదెల గ్రామం ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని తెలిపారు. సుమారు 12 వేల జనాభా గల ఈ గ్రామంలో ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం (మల్లన్నగుడి) ఉండటంతో భక్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తరచుగా రైళ్లలో ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఓదెల రైల్వే స్టేషన్‌లో తాగునీటి వసతి, టాయిలెట్లు, ప్లాట్‌ఫాం షెడ్లు, సిగ్నల్ సిస్టమ్, కంప్యూటరైజ్డ్ రిజర్వేషన్ వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో ఓదెల రైల్వే స్టేషన్ ద్వారా రూ.59,23,099 ఆదాయం వచ్చినప్పటికీ అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం “అమృత్ భారత్ స్టేషన్” పథకంలో రూ.35 కోట్లతో స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని, లూప్ లైన్‌లు, సిగ్నల్ ఆపరేటింగ్ సిస్టమ్, ఫ్లై ఓవర్ నిర్మాణం తక్షణమే చేపట్టాలని కోరారు. అదనంగా కరీంనగర్%-%తిరుపతి జంటా ఎక్స్‌ప్రెస్ (16031, 16032) రైళ్లు ఓదెల స్టేషన్‌లో ఆగేలా అవకాశం కల్పించాలని, ఇది భక్తులు మరియు ప్రయాణికులందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఓదెల రైల్వే స్టేషన్ అభివృద్ధి ద్వారా భక్తుల పుణ్యక్షేత్ర యాత్రలు, విద్యార్థుల ప్రయాణం, గ్రామ ప్రజల ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డుకిరువైపుల వాహనాలు నిలుపరాదు నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు



ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారికి ఇరువైపుల భారీ వాహనాలను నిలుపడం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అటుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నందున రోడ్ పైన,రహదారికి పక్కన అకారణంగా వాహనాలను నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చలాన్లు విధిస్తామని చింతకాని యస్ ఐ వీరేందర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. పందిళ్ళపల్లి గ్రామ శివారు పెట్రోల్ బంక్ సమీపంలో నిలిపివుంచిన పలు లారీలకు చలాన్లు విధించామని వాహనదారులు ఈ విషయాన్ని గమనించి అకారణంగా వాహనాలను పార్క్ చేయవద్దని ఆయన అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## డొంకెన రవిని సన్మానించిన గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రముఖ న్యాయవాది,



సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకుడు డొంకెన రవిని పెద్దపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డొంకెన రవి న్యాయరంగంలో అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల న్యాయహక్కుల కోసం శ్రమిస్తున్నారని, ఆయన నియామకం పెద్దపల్లికి గర్వకారణమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్ సదుపాయం కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల శంకర్, డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, చర్లపల్లి సురేష్ గౌడ్, కందుల అశోక్ పటేల్, గుర్రాల వీరేశం, దామ సదయ్య, లలిత ఠాగూర్, పొల్లూరి స్వామి, మూల మల్లేశం, కేశవరెడ్డి, పుల్లూరి ప్రేమ్ సాగర్, గడ్డంలక్ష్మి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలు .. ఇబ్బందులు





ప్రజాగొంతుక (పాపన్నపేట,అక్టోబర్ 14)పాపన్నపేట లోనీ బ్రాహ్మణ కుంట సమీపంలో గ్రామానికి చెందిన మాంసాహార దుకాణ నిర్వాహకులు మేకలు,కోళ్ల వ్యర్థాలను పడేయడంతో అటుగా వెళ్ళే వారు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు,రోగాల బారిన పడుతూ సమస్యలు ఎదుర్కొంటున్నారు. కుక్కలు చిన్నపిల్లలు,వృద్ధులు ప్రజల పై దాడి చేస్తున్నాయి. సంబంధిత అధికారులు వ్యర్థాల పారబోతను కట్టడి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవిప్రసాద్పలువురిని పరామర్శించిన ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజుబోనకల్లు, చింతకాని మండలాల్లో ఇటీవల మరణించిన వారి గృహములకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించినారుమరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఆయా మండల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కమల్ రాజుతో పాటు పాల్గొన్నారు

## మావోయిస్టు నేత లొంగిపోవడం పట్ల కుటుంబ సభ్యుల సంతోషం



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణానికి చెందిన సిపిఐ మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ (ఉపనామం భీమన్న, భూపతి) లొంగిపోవడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వేణుగోపాల్ తాజాగా పోలీసు అధికారుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన అన్నయ్య మల్లోజుల ఆంజనేయులు కుమారుడు దిలీప్ శర్మ మాట్లాడుతూ, “ఎన్నో సంవత్సరాలుగా అడవుల్లో జీవిస్తూ, కుటుంబానికి దూరంగా ఉన్న మా బాబాయి వేణుగోపాల్ ఇప్పుడు సాధారణ జీవితాన్ని ఎంచుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఆయన లొంగిపోవడం మా కుటుంబానికి ఎంతో హర్షదాయకమైన విషయం.